


# సూర్య

నేటి దినపత్రిక
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
బుధవారం 4 జూన్ 2025 13 పేజీలు



# "యువ వికాసం" పథకానికి బ్రేక్..!!

- లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు..??
- పెద్ద ఎత్తున యువ వికాసానికి దరఖాస్తులు
- అనర్హులు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందకుండా చర్యలు
- దరఖాస్తులను లోతుగా పరిశీలన
- పెద్ద ఎత్తున వినతులు రావడంతో ఈ నిర్ణయం

2లో



**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రారంభించాల్సిన యువ వికాసం పథకానికి బ్రేక్ పడింది. ప్రభుత్వం జూన్ 2న రాజీవ్ యువ వికాసం పథకంకు సంబంధించిన మంజూరు పత్రాల పంపిణీ చేయనున్నట్టుగా ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. రాజీవ్ యువ వికాసం కింద రాయితీతో కూడిన రుణాలు పొందేందుకు ఊహించిన దాని కంటే ఎక్కువ అప్లికేషన్లు రావడం వల్ల ఈ జాబితాను నిశితంగా పరిశీలించాకే అర్హులను ప్రకటిస్తామని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలుస్తుంది.

## బక్రీద్ పండుగకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

బక్రీద్ పండుగకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. ఈనెల 6న బక్రీద్ పండుగ నేపథ్యంలో జిల్లా సమన్వయ కమిటీ సమావేశం శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. కరీం నగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంతో (మిగతా 2లో)



## ఎసిబికి చిక్కిన రాయికల్ ఇంచార్జ్ తహసిల్దార్

**సూర్య రాయికల్**

రాయికల్ ఇంచార్జీ తహసీల్ధార్‌గా ఉన్న గణేష్ ఏసీబీ చిక్కినాడు. రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన ఓ రైతుకు చెందిన 1.025 ఎకరాల భూమి విషయంలో డబ్బులు డిమాండ్ చేయడంతో బాధితులు ఏసీబీని ఆశ్రయించారు. ఈ క్రమంలో మీడియేటర్‌గా వ్యవహరించిన ప్రైవేట్ వ్యక్తి బాధిత రైతు నుండి 10 వేలు రూపాయలు లంచం తీసుకుంటున్న క్రమంలో ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఇన్చార్జి తహసీల్ధార్‌గా ఉన్న డిప్యూటీ తహసిల్దార్ గణేష్‌తో పాటు ప్రైవేట్ వ్యక్తిని ఏసీబీ కోర్టులో హాజరు పరచనున్నట్లు డీఎస్పీ విజయ్ కుమార్ తెలిపారు.




## రాజన్న కోడల సంరక్షణకు పకడ్బందీ చర్యలు

- దగ్గరుండి పనులు, కోడెల ఆరోగ్య పరిస్థితి పరిశీలన
- పశు వైద్యాధికారుల ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాలు ద్వారా చికిత్సలు
- గోశాల పరిసరాలు మొరంతో చదును
- జీవాలకు మెరుగైన దాణా, పచ్చిగడ్డి ఇచ్చేలా ప్రణాళిక
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రత్యేక పర్యవేక్షణ

**సూర్య, వేములవాడ:**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన తిప్పాపూర్ లోని గోశాలలో అకాల వర్షాలు, అనారోగ్య కారణాలు, పరిమితికి మించి ఉండడంతో పలు కోడెలు మృతి చెందగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెంటనే స్పందించారు. వేములవాడ తిప్పాపూర్ లోని గోశాలను ఆకస్మికంగా ఇప్పటికే పలుమార్లు తనిఖీ చేశారు.వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి కోడెల సంరక్షణకు పకడ్బందీగా అన్ని చర్యలు కలెక్టర్ తీసుకుంటు న్నారు. పక్కా ప్రణాళిక ప్రకారం అన్ని పనులు చేయిస్తు న్నారు. గోశాల ఆవరణలో (మిగతా 2లో)





# "యువ వికాసం" పథకానికి బ్రేక్..!!!

(మొదటి పేజీ తరువాయి)

అనర్హులకు ఈ ప్రోత్సాహకం అందకుండా చూడాలంటూ పెద్ద ఎత్తున వినతులు రావడం కూడా ముఖ్య కారణంగా తెలుస్తోంది.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తొలుత కేటగిరి 1, కేటగిరి 2 కింద ఎంపికైన వారి మంజూరు పత్రాలు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధమైంది. దీంతో ఈ పథకానికి దరఖాస్తు చేసుకున్న పలువురు ఎంతో ఆసక్తిగా ఎదురుచూశారు.రాజీవ్ యువ వికాసం కింద అర్హుల జాబితా ఖరారైన తర్వాత.. రుణ మంజూరు పత్రాల జారీ ప్రక్రియ జూన్ 9 వరకు జరిగి అనంతరం.. జూన్ 10 నుంచి 15 వరకు జిల్లా, నియోజకవర్గ స్థాయిలో లబ్ధిదారులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వం మొదట తెలిపింది. ఆ తర్వాత.. జూన్ 16 నుంచి ఉపాధి యూనిట్ల ప్రారంభోత్సవాలకు కూడా ఏర్పాట్లు చురుగ్గా సాగాయి. ఇంతలోనే ప్రభుత్వం పథకాన్ని వాయిదా వేయడంతో ఆశావాహులు ఒకింత నిరుత్సాహానికి గురయ్యారు. తిరిగి లబ్ధిదారుల ఎంపిక ఎప్పుడు ప్రారంభమైతుందో..అని వికాస పథకం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు.ఈ పథకం కింద రూ.50 వేల వరకు నూటికి నూరు శాతం రాయితీ, రూ.లక్ష వరకు 90 శాతం, రూ.2 లక్షల వరకు 80 శాతం, రూ.4 లక్షల వరకు 70 శాతం రాయితీ కింద రుణాలు మంజూరు చేయనున్నారు.ఈ అంశంపై 5న జరిగే కేబినెట్ మీటింగ్‌లో చర్చించే అవకాశం ఉంది.అనర్హులు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందకుండా చూసుకోవాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందని, దరఖాస్తులను లోతుగా పరిశీలించాల్సిన అవసరం ఉందని మంత్రులు అభిప్రాయ పడినట్లు తెలుస్తుంది. ఈ క్రమంలోనే పూర్తి స్థాయి పరిశీలన తర్వాతే అర్హుల జాబితాలను ప్రకటించాలని సీఎం, మంత్రులు భావిస్తున్నారు. దరఖాస్తులను మరింత లోతుగా విశ్లేషించి, లబ్ధిదారులను గుర్తించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలుస్తుంది.

# భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం కృషి

**- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**- ముస్కానిపేట రెవిన్యూ భూ సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**- జూన్ 3 నుండి 20 వరకు కొనసాగనున్న రెవిన్యూ సదస్సులు**

**సూర్య, ఇల్లంతకుంట**

భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం ప్రభుత్వం తీసుకోచ్చిందని, సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తెలిపారు. మంగళ వారం ఇల్లంతకుంట మండలంలో ముస్కానీపేట్ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన రెవెన్యూ భూ సదస్సు కార్యక్రమ ంలో జిల్లా కలెక్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ హక్కుల సమస్య లను పరిష్కరించేందుకు



ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం వినియోగించు కోవాలని, జూన్ 3 నుంచి జూన్ 20 వరకు ప్రతి మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, వీటి ద్వారా ప్రజల వద్దకు వెళ్లి భూ సమస్యలపై దర ఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూధార్ నెంబర్ భూమికి సంబంధించిన అన్ని వివరాలతో అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఇక నుంచి భూముల క్రయ విక్రయాలకు తప్పనిసరిగా మ్యాప్ జత చేయాలని, దీని కోసం తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా 7 వేల లైసెన్సెడ్ ప్రైవేటు సర్వేయర్లకు శిక్షణ కార్యక్రమం ప్రారంభించామని కలెక్టర్ తెలిపారు. సాదా బైనామ దరఖాస్తులకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రస్తుతం భూమి ఎవరి కబ్జాలో ఉంటే పంచనామా నిర్వహించి స్థానికంగా విచారణ చేసి వారికి పట్టాలు అందించేందుకు చర్యలు చేపట్టి భూ



సమస్యలు పరిష్కరిస్తామన్నారు. భూముల మ్యూటేషన్ సమయంలో కుటుంబ సభ్యులందరికీ తప్పనిసరిగా నోటీసులు జారీ చేయాలని, 30 రోజుల లోపు ఈ ప్రక్రియ పూర్తి చేసేలా చట్టంలో మార్పులు తీసుకొని వచ్చామని అన్నారు.భూ యాజమాన్య వివాదాలను గతంలో సివిల్ కోర్టుల్లో మాత్రమే పరిష్కారం ఉండేదని, ప్రభుత్వం తహసిల్దార్ నుంచి సిసిఎల్ఏ వరకు రెవెన్యూ కోర్టులను మళ్లీ ప్రవేశ పెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డిఓ వెంకటేశ్వర్లు,తహసిల్దార్ ఫారూఖ్ ,ఎంపిడిఓ శశికళ,సంబంధిత అధికారులు, రైతులు ,తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు ప్రణాళిక బద్ధంగా భూ సేకరణ ప్రక్రియ చేపట్టాలి

**- శ్రీపాద మార్గ్ బైపాస్ రోడ్డు మార్కింగ్ త్వరగా పూర్తి చేయాలి**

**- ఇండస్ట్రియల్ పార్క్ కోసం70 ఎకరాల ఎంజాయ్ మెంట్ సర్వే చేపట్టాలి**

**- అభివృద్ధి పనుల కోసం అనువైన భూములను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**సూర్య, మంథని**

మంథని పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులకు అవసరమైన భూమిని ప్రణాళిక బద్ధంగా సేకరించాలని జిల్లాకలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని ప్రాంతంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు అవసరమైన భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అంగులూరు శివారు వద్ద మంథని లో రోడ్లు భవనాలశాఖ ద్వారా చేపట్టే శ్రీపాదమార్గ్ బైపాస్ రోడ్డు నిర్మాణానికి అనువైన భూములు, ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు అనుకూలంగా ఉన్న 70 ఎకరాల భూమి, మంథని పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు కోసం అనుకూలంగా ఉన్న భూమిని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, మంథని



పట్టణంలో శ్రీపాద మార్గ్, బైపాస్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి అనువైన భూమి రోడ్లు భవనాల శాఖ అధికారులు వెంటనే మార్కింగ్ చేయాలని, ఆర్%ఓ%బీ మార్కింగ్ ప్రకారం రెవెన్యూ అధికారులు ఎంజాయ్మెంట్ సర్వే చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.బైపాస్ రోడ్ నిర్మాణానికి ప్రిలిమినరీ నోటిఫికేషన్ జారీ చేసేందుకు 10ఏ మినహాయింపు సాధించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. అంగులూరు శివారులో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు అనుకూలంగా ఉన్న 70 ఎకరాలు సేకరణ కోసం ఎంజాయ్మెంట్ సర్వే ప్రారంభించాలని, పరిశ్రమల జోనల్ మేనేజర్ నుంచి మినహాయింపు తెప్పు కోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మంథని పట్టణంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు కోసం ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ సర్వేయర్లకు తెలిపారు. అభివృద్ధి పనులకు సంబంధించి భూసేకరణ పనులను ప్రణాళిక బద్ధంగా ఎటువంటి ఇబ్బందులు రాకుండా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

కలిసి కలెక్టర్ పమేలా సత్పతి ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా పండుగ నిర్వహణ ఏర్పాట్లకు సంబంధించి ముస్లిం మత పెద్దలు పలు సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ బక్రీద్ పండగ నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఈద్గాల వద్ద అన్ని వసతులు కల్పించాలని, తాగునీరు ఏర్పాటు చేయాలని అన్నారు. నమాజ్ వేళల్లో విద్యుత్ అంతరాయం లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మసీదుల వద్ద పారిశుధ్య చర్యలు చేపట్టాలని, చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా వేస్టేజ్ కవర్లను పంపిణీ చేయాలన్నారు. ఇండ్లకు తాగునీటి సరఫరాలో ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. ప్రశాంత వాతావరణంలో పండగ నిర్వహించుకోవాలన్నారు.సీపీ గౌస్ ఆలం మాట్లాడుతూ బక్రీద్ పండుగ సందర్భంగా పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూస్తామని తెలిపారు. పండగను సామరస్యంగా జరుపుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ మహేశ్వర్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పవన్ కుమార్, ముస్లిం మైనారిటీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాజన్న కోడల సంరక్షణకు పకడ్బందీ చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

గుంతలు పడిన చోట, బురద, మిగతా స్థలాల్లో మొరం పోయించి, చదును చేయించారు. పారిశుద్ధ్య పనులు చేయించి, పనులను స్వయంగా పరిశీలించి గోశాల ఆవరణను శుభ్రం చేయించారు. కోడెలకు మెరుగైన దాణా, పచ్చి గడ్డి అందించేలా ప్రణాళికలు సిద్ధం చేసి, త్వరగా అందేలా ఏర్పాట్లు చేశారు. 5 వెటర్నరీ వైద్యుల బృందం గోశాలలో ఉండి సేవలు అందిస్తున్నారు. పచ్చి గడ్డి సరఫరా కాంట్రాక్టర్ తో చర్చలు జరిపి రోజు సరఫరా చేసే ఒక ట్రాక్టర్ గడ్డికి బదులు, రోజు 10 టన్నుల (5 ట్రాక్టర్) గడ్డి వచ్చేలా ఏర్పాట్లు చేశారు.

# మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు

**సూర్య, వీణవంక**

మాజీ మంత్రి హరీష్ రావు టీం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు అప్పని హరీష్ వర్మ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ నాయకుడు, ప్రజల పక్షపాతి నిరంతరం



ప్రజల కోసం పరితపించే నాయకుడు అనునిత్యం ఉద్యమ స్ఫూర్తిని ప్రకటించే చైతన్యం కలిగిన తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని వివిధ రూపాలలో ఆయన జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా జరపడం జరిగింది. ఈ సందర్భంగా అప్పని హరీష్ వర్మ మాట్లాడుతూ ఇలాంటి నాయకుడు దొరకడం తెలంగాణ గడ్డ చేసుకున్న గొప్ప అదృష్టమని అన్నారు. ప్రజల హృదయాలను గెలిచిన నాయకుని ఫ్లెక్సీలు తొలగించి పైశాచిక ఆనందం పొందుతున్న రేవంత్ సర్కార్ ఇలాంటి చర్యలు మీరు ఎన్ని చేస్తే హరీష్ రావు అభిమానులకు, మాలాంటి యువనాయకత్వానికి మానసిక ధైర్యం పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు ఓలాల శ్రీకాంత్, హరీష్, కౌశిక్, సుమన్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో రెవెన్యూ సదస్సులు ప్రారంభం

**సూర్య, పాలకుర్తి**

మండలంలో మంగళవారం భూభారతి రెవెన్యూ సదస్సులు ప్రారంభమయ్యాయి. మొదటి రోజు ఎలకలపల్లి పుట్నూర్ గ్రామాల్లో సదస్సులు నిర్వహించారు. తాసిల్దార్ జె సునీత అధ్యక్షత ఈ సదస్సులు జరిగాయి ఈ



సందర్భంగా రెండు గ్రామాల నుండి 80 దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. భూములకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న ప్రజలు ఈ సదస్సులను ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా తాసిల్దారు సునీత పేర్కొన్నారు.

# సమస్యల వలయంలగా ముస్తాబాద్ 12వ వార్డ్

## - మురుగు తీశారు... కుప్పలు ఎత్తటం మరిచారు...
## - శిథిలావస్తలో విద్యుత్ పోల్ - గుంతల మయంగా రోడ్డు

## - మురుగు తీశారు... కుప్పలు ఎత్తటం మరిచారు...


**సూర్య,ముస్తాబాద్**

ముస్తాబాద్ మండల కేంద్రంలో పారిశుద్ధ్య సమస్యను ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ముస్తాబాద్ పట్టణంలో 12వ వార్డులో నెల రోజుల కింద మురుగు కాలువల్లో పూడిక తీశారు. పూడికను కుప్పలుగా రహదారిపై వేసిన సిబ్బంది ఇంతవరకు తొలగించలేదు. దీనివలన దుర్వాసన వెదజల్లుతుందని స్థానికులు వాపోతున్నారు. అంతేగాక ఈ చెత్త మూలంగా ఈగలు, దోమలు వృద్ధి చెంది స్థానికులు పలు రోగాల భారీనపడే అవకాశం కూడా ఉంది. బడుగు





బలహీన వర్గాలు ఉంటున్న ఈ ప్రాంతంలో పారిశుధ్యంపై నిర్లక్ష్యం వహించడం ఎంతవరకు సమంజసం అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరుగు కుప్పలు తీసివేయాలని ప్రజలు కోరుతున్నారు

**- శిథిల వ్యవస్థలో విద్యుత్ పోల్**

సీసీ రోడ్డుకి పక్కనగల విద్యుత్ ఫోన్ శిథిలావ్యవస్థ చితికి చేరిందని స్థానికులు తెలిపారు. ఈదురు గాలులు వీస్తే విద్యుత్ పోల్ విరిగి వైర్లు,విద్యుత్ స్తంభం ఆ ప్రాంతంలో గల ఇండ్లపై పడి ప్రాణ నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆ ప్రాంత స్థానికులు తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి దీనిపై ప్రత్యన్య చర్యలు తీసుకోవాలన్నారు. తద్వారా భవిష్యత్తులో ఎటువంటి ప్రమాదం జరగకుండా ఉంటుందని స్థానికులు వాపోతున్నారు.

**- గుంతల మయంగా రోడ్డు**

రోడ్డు పై గుంత ఏర్పడడం స్థానికులకు శాపంగా మారింది. ఆ ప్రాంత ప్రజలు గమనించక నడక సాగిస్తే గుంతలో పడి ప్రమాదాలకు గురి అయ్యే అవకాశం ఉంది.సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రోడ్డు ప్యాచ్ పూర్తి చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



# "నాణ్యమైన విత్తనం-రైతన్నకు నేస్తం"

## - వినూత్న కార్యక్రమం ప్రారంభం - జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో విస్తృతంగా అమలు

**సూర్య బోయినపల్లి**

పంట సాగులో నాణ్యమైన విత్తనం యొక్క పాత్రను గుర్తించి, జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఈ సంవత్సరం "నాణ్యమైన విత్తనం-రైతన్నకు నేస్తం" అనే వినూత్న కార్య క్రమాన్ని చేపట్టింది.ఈ కార్యక్రమంలో భాగంగా బోయినిపల్లి మండలం, కోదురుపాక రైతు వేదిక నందు విత్తన పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డా.రజియా శాస్త్రవేత్త బిజెఆర్ వ్యవసాయ కళాశాల, జిల్లెల్ల, కె. ప్రణిత, వ్యవసాయ అధికారి, ఏఎంసి చైర్మన్ బోయిని ఎల్లేష్, ఏఈఓలు శ్రీదేవి, రవళి, రజిత, లక్ష్మణ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి పాల్గొని రైతులకు నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం ప్రతి



పంటలో నాణ్యమైన విత్తనాన్ని వాడినపుడు దిగుబడులు కనీసం 10-15 శాతం వరకు పెరిగే అవకాశాన్ని రైతులకు తెలియజేయడం. రైతులు ఒకసారి నాణ్యమైన విత్తనాన్ని వ్యవసాయ పరిశోధన స్థానం ద్వారా సేకరించి, కొన్ని సాగు సాంకేతికతలను పాటిస్తే అదే విత్తనాన్ని 2-3 సంవత్సరాల వరకు వాడుకోవచ్చు.ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి రెవెన్యూ గ్రామంలో ఎంపికైన ముగ్గురు రైతులకు వ్యవసాయ పరిశోధన స్థానాల ద్వారా ఉత్పత్తి చేసిన నాణ్యమైన విత్తనం అందించబడుతుంది. ఎంపి కైన రైతులకు విత్తనోత్పత్తిపై వ్యవసాయ శాస్త్ర వేత్తల సలహాలు, సూచనలు ఎప్పటికప్పుడు అందించబడతాయి.ఈ పథకాన్ని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచనలతో జూన్ 2వ తేదీన ముఖ్యమంత్రి చేతుల మీదుగా అధికారి కంగా ప్రారంభించబడింది. ఈ విధంగా విత్తన సాంకేతికతను గ్రామ స్థాయికి తీసుకెళ్లడం ద్వారా, రానున్న 2-3 సంవత్సరాలలో ప్రతి గ్రామం విత్తన స్వయం సమృద్ధిని సాధించడమే కాక, తెలంగాణ రాష్ట్రాన్ని విత్తన భద్రతలో దేశానికి ఆదర్శంగా నిలిపే లక్ష్యంతో ఈ కార్యక్రమం ముందుకు సాగుతుంది.

## అంగన్వాడీ కేంద్రాలలో నాణ్యమైన సేవలు అందించాలి

**- జిల్లా సంక్షేమ అధికారి పీ. లక్ష్మీరాజ్యం**

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ నగర్ బి వై నగర్ సెక్టార్లలో జరిగిన అంగన్వాడి టీచర్ల సమీక్ష సమావేశానికి జిల్లా సంక్షేమ అధికారి పీ లక్ష్మీరాజం హాజరయ్యారు.ఈ సందర్భంగా సెంటర్ వారీగా అంగన్వాడీ టీచర్ల యొక్క ప్రగతిని పరిశీలించారు.పట్టణంలో చాలామంది అర్హులైన లబ్ధిదారులు ఉన్నారని వారందరినీ నమోదు చేయించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అంగన్వాడి కేంద్రాలపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని కలెక్టర్ సందీప్ కుమార్ జా అంగన్వాడీ కేంద్రాల భవన నిర్మాణాలకు ప్రత్యేక నిధులు మంజూరు చేస్తూ ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలోకి రావడం వలన పిల్లలకి నాణ్యమైన పౌష్టికాహారం అందుతుందని గుర్తు చేశారు.ప్రతిరోజు ఆయా,టీచరు ఇంటి వద్దకు పిల్లల్ని తీసుకురావడం తీసుకువెళ్లడం,ఉచిత మధ్యాహ్న భోజనం,ఉచిత విద్య ఆంగ్ల మాధ్యమంలో అందించడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా పెరుగుదల పర్యవేక్షణ, శారీరక,మానసిక లోపాలను గుర్తించడము జరుగుతుందని తెలిపారు.పోషకాహార లోపం ఉంటే సరి చేయడానికి ప్రత్యేక బాలామృతం అందించడం జరుగుతుందని అన్నారు.కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్లే మెటీరియల్, స్మార్ట్ టీవీలో విద్యుత్ సౌకర్యంతో అంగన్వాడీ కేంద్రాలలో కల్పిస్తున్నట్లు తెలియజేశారు.రిటైర్మెంట్ పొందిన ముగ్గురు




అంగన్వాడి,ఇద్దరు టీచర్లు, ఆయాకు శాలువా కప్పి సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు దివ్య సుస్మిత పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య

**- బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయులు**

**సూర్య గంభీరావుపేట**



ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన, గుణత్మక మైన విద్య అందుతుందని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం గంభీరావుపేట మండలంలోని నర్మాల గ్రామంలోప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని విద్యార్థుల ఇంటింటా తిరుగుతూ మీ పిల్లలను ప్రభుత్వ బడిలోనే చేర్పించాలని, మీ పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి మేము సిద్ధంగా ఉన్నామని ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ..

**సూర్య బోయినపల్లి**



తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కార్యక్రమంలో భాగంగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం సహకారంతో మంగళవారం బోయినపల్లి మండలం కోరెం లో మంగళవారం ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన లబ్ధిదారులు.ఈ కార్యక్రమంలో బోయినపల్లి మండల తహసిల్దార్ K.నారాయణరెడ్డి, ఎంపీడీఓ,భీమ జయశిల, హౌసింగ్ డిఇ. కాజా ముజాపరుద్దీన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, బోయినపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, జంగం అంజయ్య,కొలుపుల ప్రవీణ్,గడ్డం తిరుపతి రెడ్డి, డబ్బు వెంకట్ రెడ్డి, ముద్దం వెంకటేష్,నేరెళ్ల ఆంజనేయులు, వేల్పుల రమేష్, గ్రామ నాయకులు, కే ఆనంద రెడ్డి, డబ్బు నరసింహా రెడ్డి, గురువయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి రవి,గ్రామపంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## మా కూతురుకు న్యాయం చేయండి

**సూర్య సిరిసిల్ల టౌన్**



తమ కూతురు చావుకు కారకులైన వారిపై పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదంటూ బాధితులు సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూరుకు తరలివచ్చి అమ్మాయి అత్తగారింటికి తాళం వేసిన సంఘటన మంగళవారం రోజున జరిగింది.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూరు గ్రామానికి చెందిన మద్దికుంట ప్రవళిక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోగా పోలీసులు అత్తా, మామ, భర్త, ఆడబిడ్డలపై కేసు నమోదు చేసి వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో పెద్దపల్లిలో ఉంటున్న అమ్మాయి పుట్టింటి తరఫున వారంతా సిరిసిల్లకు తరలివచ్చి అత్త మామలను ఇంటిలో బంధించి ఇంటికి తాళం వేశారు.ఇంటి ముందు నిరసన వ్యక్తం చేశారు.తమ కూతురుకు న్యాయం జరిగేంత వరకు ఇక్కడి నుండి వెళ్లే ప్రసక్తి లేదని కుటుంబీకులు భీష్మించుకుని కూర్చున్నారు. సంఘటన స్థలానికి పట్టణ సీఐ కృష్ణ చేరుకొని అమ్మాయి తరఫున బంధువులతో మాట్లాడి వారికి న్యాయం జరిగేలా చేస్తామని, నిందితులకు కఠిన శిక్ష పడేలా చూస్తామని హామీ ఇవ్వడంతో వెనుతిరిగారు.

# బడిబాటను విజయవంతం చేయండి

**- ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు పింగళి శ్రీపాల్ రెడ్డి**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ఈనెల 6 నుండి 19 వరకు జరగబోయే బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిఆర్టియు టిఎస్ ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులు పింగళి శ్రీపాల్ రెడ్డి అన్నారు మంగళవారం జగిత్యాలలోని పొన్నాల గార్డెన్ లో పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్ఎస్సి ప్రతిభ అవార్డుల ప్రధాన ఉత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల పరిరక్షణ బాధ్యత ఉపాధ్యాయులదే అని అన్నారు. ఈ సంవత్సరం బడిబాట కార్యక్రమంలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెంచాలని వారన్నారు. విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించి




విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కల్పించాలని అన్నారు. త్వరలోనే మండల విద్యాధికారి పోస్టులు భర్తీ అవుతాయని, ప్రతి జిల్లా కేంద్రంలో డైట్ కాలేజ్ ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న సిపిఎస్ రద్దు అవుతుందని ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు నిర్వహించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమం టైమ్ స్కేల్ ఇప్పిస్తామన్నారు. ఈ సందర్భంగా 20 మంది మండల టాపర్ విద్యార్థులను సన్మానించారు 100% ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల153 మంది ప్రధానోపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు టిఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుండు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్ రెడ్డి, జిల్లా విద్యాధికారి రాము, వి ఎం ఆర్ ఫౌండేషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, మండల, జిల్లా బాధ్యులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# నాణ్యమైన విత్తనం - రైతన్నకు నేస్తం

**కొడిమ్యాల సూర్య**

మంగళవారం. పూడూరు రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా శాస్త్రవేత్తలు వాతావరణ ఆధారిత పంటల సాగుపై సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలోనే నాణ్యమైన విత్తనం పంపిణీ చేయడం జరిగింది.పంట సాగులో నాణ్యమైన విత్తనం యొక్క పాత్రను గుర్తించి, జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఈ సంవత్సరం "నాణ్యమైన విత్తనం - రైతన్నకు నేస్తం" అనే వినూత్న కార్యక్రమాన్ని చేపట్టింది.ఈ కార్యక్రమంలో? పూడూరు రైతు వేదికనందు విత్తన పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వి భాస్కర్, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన సంచాలకులు డా. శ్రీలత, జిల్లా ఉద్యాన అధికారి జి శ్యాం ప్రసాద్, మండల మానిటరింగ్ ఆఫీసర్ డా.ఎన్ ఏ ఇందూజ ,P. జ్యోతి వ్యవసాయ అధికారి, పూ దూరు పాక్స్ చైర్మన్ బండ రవీందర్ రెడ్డి , వ్యవసాయ



విస్తరణ అధికారులు శ్రీలత, గ్రీష్మ, ప్రశాంత్ మరియు అభ్యుదయ రైతులు రైతులు పాల్గొనడం జరిగింది. మండలానికి 30 వరి విత్తన కిట్లు (JGL 24423) మరియు 15 పెసర విత్తన కిట్లు( MGG 295) రాగ అభ్యుదయ రైతులకు విత్తన పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం: ప్రతి పంటలో నాణ్యమైన విత్తనాన్ని వాడినపుడు దిగుబడులు కనీసం 10-15 శాతం వరకు పెరిగే అవకాశాన్ని రైతులకు తెలియజేయడం. రైతులు ఒకసారి నాణ్యమైన విత్తనాన్ని వ్యవసాయ పరిశోధన స్థానం ద్వారా సేకరించి, కొన్ని సాగు సాంకేతికతలను పాటిస్తే అదే విత్తనాన్ని 2-3 సంవత్సరాల వరకు వాడుకోవచ్చు.ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి రెవెన్యూ గ్రామంలో ఎంపికైన ముగ్గురు అభ్యుదయ రైతులకు వ్యవసాయ పరిశోధన స్థానాల ద్వారా ఉత్పత్తి చేసిన నాణ్యమైన విత్తనం అందించబడుతుంది. ఎంపికైన రైతులకు విత్తనోత్పత్తిపై వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు ఎప్పటికప్పుడు అందించబడతాయి.ఈ పథకాన్ని గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి ఆలోచన మేరకు మరియు వ్యవసాయశాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారి సూచనలతో జూన్ 2వ తేదీన గౌరవ ముఖ్య మంత్రి గారి చేతుల మీదుగా అధికారికంగా ప్రారంభించబడింది.ఈ విధంగా విత్తన సాంకేతికతను గ్రామ స్థాయికి తీసుకెళ్లడం ద్వారా, రానున్న 2-3 సంవత్సరాలలో ప్రతి గ్రామం విత్తన స్వయంసమృద్ధి సాధించాలని ఈ కార్యక్రమం ముందుకు సాగుతుందని మండల వ్యవసాయ అధికారి పి జ్యోతి తెలిపారు.

# రైతు సమస్యల పరిష్కారం

**- తహశీల్దార్ కనకయ్య**

**సూర్య, హుజురాబాద్ రూరల్:**

రైతు సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులను రైతులు ఉపయోగించుకోవాలని హుజురాబాద్ తహశీల్దార్ కే. కనకయ్య అన్నారు. భూ భారతి చట్టంపై మంగళవారం నుండి హుజురాబాద్ మండలంలో రెవెన్యూ సదస్సులు ప్రారంభమైనట్లు




ఆయన తెలిపారు. మొదటి రోజు మండలంలోని ధర్మరాజు పల్లి గ్రామంలో సదస్సు నిర్వహించినట్లు, ఈ సదస్సులో 12 దరఖాస్తులు రైతులు చేసుకున్నారని,అరు సాదా బైనామాకు సంబంధించినవి, మూడు విరాసత్, రెండు అప్పీలు, ఒకటి పిఓటి కి సంబంధించినదని ఆయన తెలిపారు. రైతులు ఎవరైనా సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సు లో దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ డిప్యూటీ తహశీల్దార్ నవాజ్, ఆర్ఐ లు రంజిత్ రెడ్డి, శేఖర్, రాజ్ కిరణ్, రాజు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ట్యాంకర్... గ్యాస్ ట్రాలీ ఢీ

**- తప్పిన పెను ప్రమాదం**

**సూర్య, హుజురాబాద్ రూరల్:**

హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామ శివారులో కరీంనగర్ - వరంగల్ రాష్ట్ర రహదారిపై మంగళవారం ఆయిల్ ట్యాంకర్ గ్యాస్ ట్రాలీని ఢీ కొట్టింది. ఈ సంఘటనలో ఆటో ట్రాలీ బోల్తా



పడడంతో రోడ్డుపై సిలిండర్లు చెల్లాచెదురయ్యాయి. కాగా రోడ్డుపై పడిన సిలిండర్లు కొన్ని గ్యాస్ లీక్ అయ్యాయి. ఒక సిలిండర్ ఆయిల్ ట్యాంకర్ కిందికి వెళ్లిపోయింది. ఈ సంఘటనలో సిలిండర్లు పేలి ఉంటే తీవ్రమైన ప్రమాదం జరిగే అవకాశం ఉండేది. గ్యాస్ సిలిండర్ ల నుంచి గ్యాస్ లీక్ అయినప్పటికి అవి పేలకపోవడం అదృష్టంగా భావించవచ్చు. కాగా ట్యాంకర్ డ్రైవర్ పారిపోయాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## జిల్లా పాస్టర్ అసోసియేషన్ అడ్ హక్ కమిటీ ఎన్నిక

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



గడిచిన 8 సంవత్సరాలుగా కొనసాగుతున్న జగిత్యాల జిల్లా పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ కోసం నూతన జిల్లా కమిటీ ఎన్నిక కోసం అడ్ హక్ కమిటీ ఎన్నుకున్నట్లు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పాస్టర్ గసికంటి సమూయేలు,వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఏలీయా మెంగు, కోశాధికారి గిద్యోను తెలిపారు. మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని సిఎస్ఐ కమ్యూనిటీ హాల్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ బాధ్యులు మాట్లాడుతూ జిల్లా నూతన కమిటీ ఎన్నిక కోసం అడ్ హక్ కమిటీలో ఐదుగురు పాస్టర్లను ఎన్నుకున్నట్లు వెల్లడించారు. జిల్లాలోని 20 మండలాల అధ్యక్ష, సెక్రటరీల సమక్షంలో అడ్ హక్ కమిటీ ఎన్నుకోవడం జరిగిందన్నారు.గత కమిటీ చేపట్టిన అనేక కార్యక్రమాలు వివరాలు వెల్లడించారు. నూతన జిల్లా పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఎన్నికకోసం జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పరిచర్య కొనసాగిస్తున్న పాస్టర్లు తరలిరావాలని పిలుపునిచ్చారు.ఎన్నికల తేదీ,సమయమును జూన్ 16 తేదీన ప్రకటించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లాలో వివిధ ప్రాంతాల్లో సేవచేస్తున్న 50 మంది పాస్టర్లు పాల్గొన్నారు.

## వల్లంపల్లిలో భూభారతి రెవెన్యూ సదస్సు

**సూర్య మేడిపల్లి**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూభారతి ఆర్ఓఆర్ చట్టం 2025 లో భాగ ంగా మంగళవారం రోజు మండలంలోని వల్లంపల్లి గ్రామంలో భూభారతి




రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో రైతుల నుండి భూ సమస్యల అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లతా, ఆర్డీవో జీవాకర్, తహసీల్దార్ పి మునిందర్, స్పెషలాఫీసర్ ఆనంద్ కుమార్, ఆర్ ఐ లు ప్రవీణ్, రమేష్ గ్రామపంచాయతీ కార్యదర్శి సిహెచ్ ప్రవీణ్ కుమార్, గ్రామ ప్రజలు,రైతులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లాలోని నిరుద్యోగ యువతి, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు ఈ నెల 6 న జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని జగిత్యాల జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారిణి సత్తమ్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ, బి టెక్, ఎంబిఏ, చదివిన 18 నుండి 35 సంవత్సరాల లోపు వయసు ఉన్న యువతీ యువకులు కార్యాలయంలో ఈ నెల 6 న సంబంధిత ధ్రువపత్రాలతో నేరుగా హాజరు కావాలన్నారు.

## బుడగ జంగాల కాలనీలో పారిశుద్ధ్య పనులు

**సూర్య, హుజురాబాద్:**

హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని 23వ వార్డులో బుడగ జంగాల కాలనీలో మంగళవారం మున్సిపల్ ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించినట్లు మున్సిపల్ కమిషనర్ కే. సమ్మయ్య తెలిపారు.




నివాస యోగ్యమైన, స్థిరమైన పర్యావరణ అనుకూలత ప్రాంతాలుగా అభివృద్ధి చేయుటకు 100 రోజుల ప్రణాళికలో భాగంగా ఈ పనులు చేసినట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ఆర్. భూపాల్ రెడ్డి, జూనియర్ సహాయకులు, వార్డు అధికారులు, సానిటరీ జవాన్లు, మెప్మా ఆర్పీ లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలతోనే అధిక దిగుబడి

**- కాల్వ శ్రీరాంపూర్ మార్కెట్ చైర్మన్ తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

రైతులు పంటల సాగులో నాణ్యమైన విత్తనాలను నాటుతేనే అధిక దిగుబడులు పొందవచ్చని కాల్వ శ్రీరాంపూర్ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్‌లు అన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం విత్తుకొద్దీపంట" కార్య క్రమంలో భాగంగా మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు విత్తనాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీనియర్ సైంటిస్ట్ కరీంనగర్ వ్యవసాయ పరిశోధన కేంద్రం డాక్టర్ విజయభాస్కర్, మండల వ్యవసాయ అధికారి ఏవో నాగార్జున సమక్షంలో రెవెన్యూ గ్రామంలో ముగ్గురు అభ్యుదయ రైతులకు విత్తనాలను ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు. నాణ్యమైన విత్తనాలు అందజేయడం ద్వారా వారు నాణ్యత ప్రమాణాలు పాటించి మంచి దిగుబడిని సాధించి ఇతర రైతులకు విత్తనాన్ని పంపిణీ చేయడం వలన రైతులు నాణ్యమైన విత్తనాలు పొంది అధిక దిగుబడులు సాధించుటకు వీలుంటుందన్నారు. అదే కాకుండా



విత్తనాలపై చెల్లించే అధిక ఖర్చును నివారించవచ్చని రైతులు ముందస్తు వ్యవసాయాన్ని అలవాటు చేసుకోవడం వలన అధిక దిగుబడును పొందవచ్చు అన్నారు. అదే కాకుండా ప్రకృతి వైపరీత్యాలనుండి తట్టుకొని రైతు లబ్ధి పొందడానికి అవకాశం ఉంటుందన్నారు. రైతులు రోహిణి కార్తిలో వరి నారులు పోసుకోవడం ద్వారా నార్లు బలంగా పెరిగి చీడపీడలను తట్టుకొని ముందుగా పంట చేతికి వస్తుందన్నారు. నవంబర్‌లోని అనురాధ కార్తిలో నార్లు పోయడం ద్వారా ప్రకృతి వైపరీత్యాలనుండి కడగండ్ల వాన నుండి తప్పించుకొని అధిక దిగుబడులు పండుటకు అవకాశం ఉంటుందని వివరించారు. ఈ సందర్భంగా సీనియర్ సైంటిస్టు కరీంనగర్ వ్యవసాయ పరిశోధన కేంద్రం డాక్టర్ విజయభాస్కర్ మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం కల్పించే నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం విత్తు కొద్ది పంట కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని తద్వారా రైతుల ఆర్థిక పురోగతి అభివృద్ధి చెందుతుందన్నారు. తాము అన్ని రకాల పంటల నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించామన్నారు. తద్వారా రైతులు సాగుచేసిన పంటలు ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొని అధిక దిగుబడి సాధిస్తున్నారన్నారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ విజయభాస్కర్, ఏవో నాగార్జునలను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గాజనవేన సదయ్య,మార్కెట్ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, మాజీ సర్పంచ్ లు మాదాసి సతీష్, రావిశెట్టి సారయ్య, మాజీ ఎంపీటీసీ చలిగంటి రామచంద్రం, మార్కెట్ డైరెక్టర్లు ఏనగంటి రవి, ద్యాగేటి రామచంద్రం, ఏఈఓ లు ఈశ్వర్ రెడ్డి, స్పందన, శ్రీనివాస్ రెడ్డి, సతీష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఆలయ భూములను కబ్జాదారుల చెరను విడిపించండి

**- తహసిల్దార్‌కు గ్రామస్తుల ఫిర్యాదు**

**సూర్య ఎలిగేడు**

ఎలిగేడు మండలం ముప్పరీతోటలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ భూములను కబ్జాదారుల చెరలో నుంచి విడిపించాలని గ్రామస్తులు మంగళవారం ఎలిగేడు తహ సిల్దార్ యాకన్నకు ఫిర్యాదు చేశారు. గ్రామంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి 400 ఏళ్ల చరిత్ర ఉందని గ్రామస్తులు తెలిపారు. ఈ ఆలయ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఆలయం చుట్టూ ఉన్న భూములను వివిధ కులాల వారు వందేళ్ళ క్రితం ఆలయానికి విరాళంగా ఇచ్చారని పేర్కొన్నారు. గ్రామంలోని ఒక కుటుంబానికి చెందిన పూర్వీకులు ఆలయాన్ని నిర్మించడం వల్ల నిర్వాహన,



జాతరలను జరిపిస్తూ ఆ భూములను ఆ కుటుంబం ఆధీనంలోనే పెట్టుకున్నారని పేర్కొన్నారు. గ్రామంలో ఉన్న సర్వేనెంబర్ 409లో 3 ఎకరాల 30 గుంటలు,సర్వేనెంబర్ 417లో ఒక ఎకరం 27 గుంటల భూములను కబ్జా చేసుకుని పంటలను సాగు చేస్తూ ప్రస్తుతం ఆ భూములను అమ్మేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. కబ్జాల నుంచి భూములను కాపాడి ఆలయానికి అప్పగించాలని గత నెల 20వ తేదీన జరిగిన భూభారతి రెవెన్యూ సదస్సులలో ముప్పరీతోటలో పాల్గొన్న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఫిర్యాదు చేశామని తెలిపారు. ఈ భూములపై వెంటనే విచారణ చేసి ఆలయానికి అందించాలని కోరుతూ గ్రామస్తులందరూ మంగళవారం తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లారు. దీంతో తహసిల్దార్ యాకన్న, ఆర్ ఐ జయలక్ష్మి, జూలపల్లి పోలీసులు ఆధ్వర్యంలో గ్రామంలోనే క్షేత్రస్థా యిలో పరిశీలించేందుకు గ్రామానికి వెళ్లారు. గ్రామస్తులు ఆలయ భూములకు సంబంధించిన వివరాలను గ్రామస్తులకు వివరించారు.

# ప్రైవేట్ సర్వేయర్లకు సజావుగా శిక్షణ అందించాలి

**- జూలై 26 వరకు 2 నెలలపాటు 112 మంది ప్రైవేట్ సర్వేయర్లకు శిక్షణ**

**- లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ శిబిరం పరిశీలించిన జిల్లా కలెక్టర్ - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**సూర్య, సెంటినరీ కాలనీ**

ప్రైవేటు సర్వేయర్లకు లైసెన్స్ అందించేందుకు అవసరమైన శిక్షణ సజావుగా అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళ వారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగిరి మండలంలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రైవేట్ లైసెన్స్ సర్వేయర్లకు జరుగుతున్న శిక్షణ శిబిరాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, భూ భారతి చట్టం ప్రకారం భూ క్రయ విక్రయా లకు, మ్యుటేషన్ కోసం తప్పనిసరిగా భూమి మ్యాప్ జత చేయాల్సి ఉంటుందని, ఆధునిక సాంకేతిక పద్ధతులను వినియోగించి భూ సర్వే నిర్వహించే మ్యాప్ తయారు చేసేందుకు ప్రైవేట్ సర్వేలకు ప్రభు



త్వం అనుమతి అందిస్తూ లైసెన్స్ విధానాన్ని ప్రవేశ పెడుతుందని, ఇందులో భాగంగా ముందస్తుగా 6000లకు పైగా ప్రైవేట్ సర్వేల కు లైసెన్స్ జారీ చేసేందుకు ప్రభుత్వం శిక్షణ అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. మన పెద్దపల్లి జిల్లాలో రెండు బ్యాచ్ లలో 112 మంది ప్రైవేట్ సర్వేయర్లకు భూ భారతి చట్టం, ఆధునిక సాంకే తికతను వినియోగిస్తూ సర్వే పద్ధతులపై మే 26 నుంచి జూలై 26 పాటు రెండు నెలలు సుదీర్ఘం గా శిక్షణ అందిస్తామని, శిక్షణ అనంతరం ప్రైవే ట్ సర్వేయర్లకు ప్రభుత్వం లైసెన్స్ జారీ చేస్తుం దని,ప్రభుత్వ భూముల సర్వే నిర్వహించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. భూ భారతి చట్టం పకడ్బందీగా అమలు చేసేందుకు సర్వే యర్ల అవసరం చాలా ఉంటుందని, శిక్షణ సజావుగా సంపూర్ణంగా అందేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట అసిస్టెంట్ డైరె క్టర్ సర్వే ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, డిప్యూటీ ఐఓఎస్ గణపతి, రఘుపతి అనిల్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ కమిటీ జిల్లా కన్వీనర్‌గా జంగా చక్రధర్ రెడ్డి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



బిజెపి పర్యావరణ పరిరక్షణ కమిటీ పెద్దపల్లి జిల్లా కన్వీనర్‌గా జంగా చక్రధర్ రెడ్డిని నియమిస్తూ బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.జిల్లాలో పర్యావరణాన్ని పరిరక్షించడానికి ఈ కమిటీ కృషి చేస్తుందని సంజీవరెడ్డి తెలిపారు. జిల్లా కన్వీనర్‌గా ఎన్నికైన చక్రధర్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని పర్యావరణ సమతుల్యత కోసం పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించాలని, ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నియంత్రించాలని సమాజంలో ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. ఈనెల 5వ తేదీన పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రెండు నెలల పాటు జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలియజేశారు. తన నియమకానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డిలకు ధన్యవాదాలు తెలియజేశారు.

# పాఠశాలలకు పుస్తకాలు పంపిణీ

**సూర్య - పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి మండలంలోని ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత, ఉన్నత పాఠశాలలకు ఉచిత పాఠ్యపుస్తకాల మంగళవారం పంపిణీ చేశారు. జిల్లా పరిషత్ అప్పన్నపేటలో గల గోదాం నుండి మండలంలోని అన్ని పాఠశాలలకు నేషనల్ టెక్స్ట్ బుక్స్ పంపిణీ చేసినట్లు మండల విద్యాధికారి త్రిదండపాణి సురేందర్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సీఆర్పీలు సుధాకర్, శ్రీనివాస్, తిరుపతి, శ్రీలత, సిసిఓ రహీముద్దీన్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ శ్రావణ్ కుమార్, ఐఆర్పీలు సంధ్యారాణి, రజిని, సంపత్ పాల్గొన్నారు.

# టిఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో బడిబాట

**- ప్రారంభించిన జిల్లా విద్యాధికారి మాధవి**

**సూర్య-పెద్దపల్లి రూరల్**




తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పెద్దపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో బడిబాట ప్రచార జాత కార్యక్రమాన్ని చేపట్టారు. పెద్దపల్లి కలెక్టరేట్ వద్ద జిల్లా విద్యాధికారి మాధవి, జిసిడిఓ కవిత మంగళవారం జెండా ఊపి ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు పెద్దపల్లి జిల్లా సెక్రెటరీ కాంపెల్లి లక్ష్మణ్ తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం పాఠశాల విద్యలో డిజిటల్ విద్యోపకరణాలతో బోధనకు శ్రీకారం చుట్టిందని, ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా విద్యను అందించే విధమైన ప్రణాళికలతో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. ప్రజలు కార్పొరేట్ ఉచ్చులో పడి నష్ట పోవద్దని, ఒత్తిడితో కూడిన విద్యవల్ల పిల్లల మానసిక ఎదుగుదలలో లోపాలు వస్తాయని పిల్లల భవిష్యత్తును ఆలోచించి నాణ్యమైన విద్యను అందించే ప్రభుత్వ బడిలోనే పిల్లలు చదివించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు శ్రీవిష్ణు, ప్రణయ్, వెంకటేష్, విద్యార్థి సంఘాల నాయకులు ప్రశాంత్, అశోక్, శ్రావణ్, పూర్వ విద్యార్థులు కవ్వంపెల్లి దినేష్, కార్తీక్, గుండా రమేష్ పాల్గొన్నారు.

# జీవితం విరక్తి చెంది మహిళ ఆత్మహత్య

**సూర్య ఓదెల**

ఓదెల గ్రామానికి చెందిన మార్క కొమురక్క అనే మహిళ అనారోగ్యంతో బాధపడుతూ, జీవితంపై విరక్తి చెంది మంగళవారం రోజు ఉదయం ఇంటి వద్ద ఎవరూ లేని సమయంలో ఇంటికి సమీపంలో గల బావిలో పడి ఆత్మహత్య చేసుకుంది. మృతురాలు ఇంటి వద్ద ఉంటుంది అని, రెండు సంవత్సరాల నుంచి పక్షవాతం వ్యాధితో బాధపడుతూ ఉందని తమ్ముడు సదానందం ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దీకొండ రమేష్ తెలిపారు.

# సన్న బియ్యంతో సందడిగా మారిన రేషన్ దుకాణాలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



ఒకవైపు కొత్త రేషన్ కార్డు దారులు మరోవైపు మూడు నెలల సన్న బియ్యం పంపిణీతో సిరిసిల్ల పట్టణంలో రేషన్ దుకాణాలు కిటకిటలాడాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ ఒకవైపు సాగుతుండగా మరోవైపు సన్న బియ్యం పంపిణీ జోరుగా సాగుతుంది.దీనికి తోడు రానున్న వర్షాకాలం దృష్ట్యా మూడు నెలలకు సరిపడా రేషన్ బియ్యం పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకరం చుట్టగా సిరిసిల్ల పట్టణంలో రేషన్ దుకాణాలు లబ్ధిదారుల తో కిటకిటలాడాయి.పది సంవత్సరాలుగా రేషన్ కార్డుకు నోచుకోలేని నిరుపేదలు ఈ నెల నుండి కొత్త రేషన్ కార్డులు పొంది మూడు నెలల సన్నం బియ్యాన్ని ఒక్కసారిగా పొందడంతో ఆనంద వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ ఆడెపు చంద్రకళ మాట్లాడుతూ పది సంవత్సరాలు గా టిఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇస్తామని మేనిఫెస్టోలో పెట్టిన విధంగా అమలు చేస్తున్నారని అన్నారు.నిరుపేదలు రేషన్ కార్డు లేక నానా ఇబ్బందులు పడ్డారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రేషన్ కార్డుల పంపిణీ శ్రీకరం చుట్టిందన్నారు.ప్రతి ఒక్కరూ సన్నబియ్యం అన్నం తినాలనే ఉద్దేశం తో రాష్ట్ర వ్యాప్తంగా సన్నం బియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. రానున్న వర్షాకాలం దృష్ట్యా మూడు నెలల సరిప డా బియ్యాన్ని ఒకేసారి ఇస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు,వార్డు ప్రజలు పాల్గొన్నారు

## అభ్యుదయ రైతులకు విత్తనాల రకాలపై అవగహన

**సూర్య, ఇల్లంతకుంట.**

మండలంలోని గ్రామాల్లో రైతుల్లో నుండీ ఎంపిక చేసిన అభ్యుదయ రైతులకు శాస్త్రజ్ఞులు అవగాహన కల్పించారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం,బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల, జిల్లెల్ల మరియు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శాస్త్రవేత్తలు,వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో మండలానికి చెందిన 7 క్లస్టర్లకు చెందిన 21 రెవెన్యూ గ్రామాలలోని ఎంపిక చేసుకున్న ప్రతి గ్రామానికి చెందిన 3 నుండి 5 మంది అభ్యుదయ రైతులకి వరి పంటలో జగిత్యాల వరి -1,వరంగల్ 915 రకాలకు చెందిన ఎం జి జి 295 పెసర రకానికి చెందిన నాణ్యమైన విత్తనాలను గ్రామ గ్రామాన నాణ్యమైన విత్తనం పేరుతో పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా రైతులు నాణ్యమైన విత్తనాన్ని తమ పొలాల్లో తయారు చేసుకొని అదే విత్తనాన్ని రెండు నుండి మూడు సంవత్సరాల వరకు వాడుకోవచ్చని సూచించారు.అనంతరం రైతులు వ్యవసాయ శాస్త్ర వేత్తలతో, అధికారులతో పంటకు సంబంధించిన విషయాలపై చర్చించి సందేహాలను నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ సిరిసిల్ల వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు, డా. సి. హెచ్. రమేష్ , వ్యవసాయ విస్తరణ అధికారులు గంగ,జ్యోతి, రవళి, లలిత, కె అర్చన, అభిషేక్,వి.అర్చన, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా బొడ్రాయి ప్రతిష్టాపన

**- పోచమ్మకు బోనాలు**

**సూర్య, ముస్తాబాద్**



మండలంలోని మద్దికుంట గ్రామంలో సోమవారం బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. బొడ్రాయి ప్రతిష్టాపన అనంతరం గ్రామ మహిళలు బొడ్రాయి కి ప్రత్యేకంగా పూజలను నిర్వహించారు.ఈ వేడుకలను గ్రామంలోని అన్ని వర్గాల వారు కలిసిమెలిసి ఆనందంగా జరుపుకోవడం గొప్ప విషయమని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.గ్రామ ప్రజలందరు మంగళవారం పోచమ్మ కు బోనాలు సమర్పించారు.

## నాణ్యమైన విత్తనాలపై అవగాహన

**సూర్య - పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి మండలం రాఘవాపూర్ రైతు వేదికలో గ్రామ గ్రామాన నాణ్యమైన విత్తనం కార్యక్రమంలో భాగంగా కూనారం వ్యవసాయ పరిశోధన కేంద్రం ముఖ్య శాస్త్రవేత్త డాక్టర్ శ్రీధర్ సిద్ధి ఆద్వర్యంలో రైతులకు మంగళవారం అవగాహన కల్పించారు. ఈసందర్భంగా రైతులకు 10 కిలోల బరువు కలిగిన 46 వరి విత్తన సంచులను, 23 పెసర్ల విత్తన సంచులను రైతులకు అందజేసారు. నాణ్యమైన విత్తనాలను వాడుకుని లాభసాటి వ్యవసాయ సాగు చేయాలని రైతులకు సూచించారు. నూతన రకం విత్తనాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అలివేణి, వ్యవసాయ విస్తీర్ణాధికారులు, రైతులు పాల్గొన్నారు.

## అనుమతులులేని పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

**- ఏబివిపి కరీంనగర్ విభాగ్ కన్వీనర్ అజయ్ డిమాండ్**

**సూర్య - పెద్దపల్లి రూరల్**



ఎలాంటి అనుమతులు లేకుండా ప్రారంభిం చిన లక్ష్ ఇంటర్నేషనల్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారి మాధవి, జిల్లా కలెక్టర్ కు ఎబివిపి ఆధ్వర్య ంలో మంగళవారం వినతి పత్రాలు వేర్వేరుగా అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ కరీంనగర్ విభాగ్ కన్వీనర్ అజయ్ మాట్లాడుతూ విద్యాశాఖ నుండి అనుమతులు పొందని పాఠశాల విస్తృత ప్రచారం చేసుకోవడం ప్రస్తుతం జిల్లా కేంద్రంలో చర్చనీయాంశమైందన్నారు. కార్పొరేట్ పాఠశాలకు వత్తాసు పలుకుతూ విద్యాశాఖ నుండి ఎలాంటి అనుమతులు పొందకుండా పెద్దపల్లి పట్టణం సురభికాలనీలో లక్ష్య ఇంటర్నేషనల్, ఐడియల్ అను రెండు పేర్లతో పాఠశాలను ఏర్పాటు చేసి అడ్మిషన్లు చేస్తున్నారని ఆరోపించారు. కార్పొరేట్ పాఠశాలలను నిబంధనలు విరుద్ధంగా ప్రోత్సహిస్తూ, పేద మధ్యతరగతి విద్యార్థులను విద్యకి దూరం చేయాలని చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనుమతులు పొందని పాఠశాలలో అడ్మిషన్ తీసుకునే విద్యార్థుల భవిశ్యత్తు ప్రశ్నార్థకం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే విషయమై డిఈఓ దృష్టికి తీసుకెళ్ళగా తమనుండి ఆ పాఠశాలకు ఎలాంటి అనుమతులు మంజూరు చేయలేదని పేర్కొన్నట్లు అజయ్ స్పష్టం చేశారు. పాఠశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని అజయ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోజిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్, విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసురి ప్రవీణ్, నాయకులు అరవింద్, సాయి తేజ, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి భూభారతి

**-పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



రైతుల భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం భూభారతి వెబ్ సైట్ ను తీసుకొచ్చిందని పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య అన్నారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం వారి నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. మంగళవారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంతో పాటు గంగారం గ్రామంలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులకు ఆర్డీవో గంగయ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పుల్లూరి జగదీశ్వరరావు, డిప్యూటీ తహసీల్దార్ గర్రెపల్లి శంకర్, ఆర్ ఐ లు నిహారిక, వహజతుల్లా, సీనియర్ అసిస్టెంట్ అజీమ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## విత్తనోత్పత్తి పై రైతులు దృష్టి సారించాలి

**-శాస్త్రవేత్త డాక్టర్ శ్రావణి**

**సూర్య ఎలిగేడు**



రైతులు విత్తనోత్పత్తి పై దృష్టి సారించి నాణ్యమైన విత్తనాలను దిగుబడి చేసుకోవాలని కరీంనగర్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రావణి సూచించారు.మంగళ వారం ఎలిగేడు రైతువేదికలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన నాణ్యమైన మైన విత్తనం- లాభ సాటి వ్యవసాయానికి సోపానం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమములో భాగంగా రైతులకు వరి మరియు పెసర విత్తనాలను ఇవ్వడం జరిగినది .ఈ కార్యక్రమములో వ్యవసాయ పరిశోధన స్థానం , కరీంనగర్ శాస్త్రవేత్త శ్రావణి మాట్లాడుతు రైతులు విత్తనాన్ని సద్వినియోగం చేసుకొని విత్తనోత్పత్తిని చేసుకొని వచ్చే సీజన్‌లో మిగతా రైతులకు సరఫరా చేయాలన్నారు.దీనివల్ల నకిలీ విత్తనాలకు బదులుగా రైతులే నాణ్యమై విత్తనాలు అందిస్తూ అధిక లాభాలు వస్తుందని అన్నారు.అనంతరం రైతులకు వరి,పెసర విత్తనాలను పంపిణీ చేశారు.కార్యక్రమములో పెద్దపల్లి ఏ డీ ఏ కాంతారావు,మండల వ్యవసాయ అధికారి ఉమాపతి, ఏఈవో లు సురేష్. గణేష్, శరణ్య, రైతులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరం పై దాడి ఒకరి పై కేసు నమోదు

**సూర్య ఓదెల**



ఓదెల మండలం కొలనూర్ గ్రామం లో గుడుంబా స్థావరంపై పోత్కపల్లి పోలీసులు ఎస్ఐ రమేష్ ఆధ్వర్యంలో రైడ్ చేసి 500 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు. 5 లీటర్ల గుడుంబా ను పట్టుకొని దానిని తయారుచేసిన బోదాసు పద్మ భర్త పేరు సదయ్య అనే మహిళ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పొత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతూ గ్రామాలలో పేకాట, కోడి పందాలు ఆన్లైన్ బెట్టింగులు, క్రికెట్ బెట్టింగ్,బహిరంగ ప్రదేశంలో జూదం,మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్టు సమాచారం ఉంటే వెంటనే పోత్కపల్లి ఎస్ఐ మొబైల్ నెంబర్ 8712656514, కు సమాచారం అందించాలని సూచించారు.చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన ఎంతటి వారినైనా చట్టప్రకారం శిక్షించడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు . సమాచారం అందించిన వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఇట్టి రైడ్ లో పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ తో పాటు, హెడ్ కానిస్టేబుల్ కిషన్, కానిస్టేబుల్స్ రాజేందర్ ,రాములు పాల్గొన్నారు.

## అడవి శ్రీరాంపూర్ గ్రామాన్ని దత్తత తీసుకున్న కృషి విజ్ఞాన కేంద్రం

**సూర్య ముత్తారం**



అడవి శ్రీరాంపూర్ గ్రామాన్ని దత్తత తీసుకున్న కృషి విజ్ఞాన కేంద్రం. ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామంలో జరిగిన రైతు అవగాహన సదస్సులో పాల్గొన్న రామగిరి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు. హెడ్ కెవికె డాక్టర్ ఏ శ్రీనివాస్, ఎస్ఎంఎస్ అనిమల్ హస్బండ్రీ డాక్టర్ అర్చన, డాక్టర్ నీరజన్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ ఐసిఏఆర్ హైదరాబాద్. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐటి శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు ఆదేశానుసారం అడివి శ్రీరాంపూర్ గ్రామాన్ని దత్తత తీసుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రైతులకు సాధారణంగా ఎప్పుడు వేసే వరి పంట కాకుండా ఇతర పంటలు కూరగాయలు, చిరుధాన్యాలు, పప్పు దినుసుల పంటలు సాగు చేస్తే రైతులు మంచి లాభాలు ఆర్జించి ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అన్నారు. పెరటి కోళ్ల పెంపకం, పౌల్ట్రీ ఫార్మ్స్, గొర్రెలు, ఆవులు, బర్రెలు పెంచి ఆర్థికంగా రైతు లాభం పొందవచ్చని రైతులకు శాస్త్రవేత్తలు పలు సూచనలు, సలహాలు చేయడం జరిగింది. అలాగే ఈ గ్రామాన్ని మూడు సంవత్సరాలు దత్తత తీసుకోవడం జరుగుతుందని శాస్త్రవేత్తలు శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రీలేఖ, సెక్రటరీ మల్లేశ్వరి, విద్యా కమిటీ చైర్మన్ చిగురు స్రవంతి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ, సింగల్ విండో డైరెక్టర్ పోతు పెద్ది రమణారెడ్డి, రైతులు, మహిళా రైతులు పాల్గొనడం జరిగింది.

# అభ్యుదయ రైతులకు నాణ్యమైన విత్తనాల పంపిణీ

- ఏడిఏ సునీత

**సూర్య, హుజురాబాద్**

రాబోయే ఖరీఫ్ పంట కాలంలో అభ్యుదయ రైతులకు నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేసినట్లు హుజురాబాద్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు గుండా సునీత తెలిపారు. మంగళవారం హుజురాబాద్ శివారులోని కేసి క్యాంపులో గల రైతు వేదికలో రైతులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి పంటలో నాణ్యమైన విత్తనాలు వాడినప్పుడే అధిక దిగుబడులు సాధించగలమని అన్నారు. రైతు సోదరులు నాణ్యమైన విత్తనాన్ని వ్యవసాయ పరిశోధన స్థానము ద్వారా సేకరించుకొని సాగు చేసి కొన్ని మెలుకువలు పాటించి అదే



విత్తనాలను కనీసం రెండు నుండి మూడు సంవత్సరాలు వరకు వాడవచ్చని అన్నారు. పంటల సాగులో నాణ్యమైన విత్తనాలు యొక్క పాత్రను గుర్తించి వ్యవసాయ యూనివర్సిటీ ఈ సంవత్సరం నాణ్యమైన విత్తనము – రైతున్నకు నేస్తము అనే ఒక కార్యక్రమం చేపట్టిందని, ఈ పథకము ద్వారా హుజురాబాద్ డివిజన్ లో అన్ని రెవెన్యూ గ్రామాలకు ఎంపిక చేయబడిన అభ్యుదయ రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించి రాబోయే పంట కాలాలకు ప్రతి గ్రామం విత్తన స్వయం సమృద్ధి సాధించేలా అడుగులు వేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల జమ్మికుంట ప్రిన్సిపల్ శ్రీనివాస్, సెరికల్చర్ ఏడి రషీద్, హుజురాబాద్ వ్యవసాయ అధికారి సిహెచ్ భూమి రెడ్డి, ఏఈఓ లు పొద్దుటూరి సతీష్ రెడ్డి, నిఖిల్, పలువురు రైతులు పాల్గొన్నారు.

## పాఠశాలల సమస్యలను పరిష్కరించాలి

- ఏఐఎస్ఎఫ్

**సూర్య, హుజురాబాద్**

మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ఎంఆర్సి లో వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలని, ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు మౌళిక వసతులు లేక విద్య సంవత్సరం ప్రారంభంలోనే వెల వెలబోతున్నాయని, పాఠశాలలు ప్రారంభానికి ముందుగానే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. పాఠశాలల పరిసరాలు పరిశుభ్రంగా చేయాలని, పాఠశాలలో ఉన్న గదులు శుభ్రంగా ఉండేలా చూడాలని, ప్రతి గదిలో కరెంట్ కనెక్షన్ ఉండేలా చూడాలని అన్నారు. బాత్రూం లు, మరుగుదొడ్లు మరమత్తులు చేయాలని, వంట గదులు శుభ్రంగా ఉంచుకోవాలని, వాటిల్లో ఉండే పాత సరుకులను మార్చాలని, ప్రతి పాఠశాలలో మంచినీటి సౌకర్యం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు అధ్యక్ష, కార్యదర్శులు దొమ్మాటి వేణుగోపాల్, రాంపెల్లి రోహిత్, గణేష్, వెంకటేష్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



మాజీ మంత్రి, ట్రబుల్ షూటర్ తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలు మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ మాజీమంత్రి హరీష్ రావు మరిన్ని పదవులు పొందాలని, ప్రజాసేవలో ఆయనది రికార్డు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను మాజీ సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ఎండగట్టడంలో ముందున్న వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ గందె రాధిక, నీటి సంఘం రాష్ట్ర నాయకులు చొల్లేటి కిషన్ రెడ్డి, సంఘం ఐలయ్య, మాజీ కౌన్సిలర్లు తాళ్లపల్లి శ్రీనివాస్, ముక్క రమేష్, ఉమా మహేశ్వర్, ముత్యం రాజు, యాదగిరి నాయక్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొమురవెల్లి హరిప్రసాద్, ధనవర్ష రాజు, చింత శ్రీనివాస్, మైకేల్ శ్రీనివాస్, శ్రీధర్, ప్రతాపకృష్ణ, సారయ్య, మధుకర్ రావు, దిల్ శ్రీనివాస్, కల్లేపల్లి రోషేందర్, డిష్ రమేష్, ఒంటెల లింగారెడ్డి, బత్తుల సమ్మయ్య, తులసి లక్ష్మణమూర్తి, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి తెలంగాణా ఆవిర్భావ దినోత్సవ పరేడ్ లో పారమిత పాఠశాల స్కౌట్ విద్యార్థులు

**సూర్య, కరీంనగర్**



మంకమ్మతోట లోని పారమిత ఉన్నత పాఠశాల స్కౌట్స్ తేది: 02-06-2025 న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి తెలంగాణా ఆవిర్భావ దినో త్సవ వేడుకలలో పారమిత విద్యార్థులు కవాతు చేసి అత్యుత్తమ ప్రతిభ కనబరచి ముఖ్యమంత్రి చే ప్రశంసలు పొందారని ప్రధానోపాధ్యాయులు బాలాజీ తెలిపారు. రాష్ట్ర స్థాయి తెలంగాణా ఆవిర్భావ దినోత్సవ వేడుక లలో హైదరాబాద్, సికింద్రాబాద్, రంగారెడ్డి,మేడ్చల్, కరీంనగర్ జిల్లాల నుండి 73 మంది స్కౌట్స్ అండ్ గైడ్స్ పాల్గొనగా, పారమిత ఉన్నత పాఠశాలలో 8వతరగతి చదువుతున్న చిగురు సమర్థ్, 10 వ తరగతి చదువుతున్న బోయినిపల్లి లక్ష్మీ గణేష్ పాల్గొని అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించి , ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు పొందారు.కవాతు చేసిన విద్యార్థులను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా: ఇనుగంటి ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సంధర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులను జిల్లా విద్యాశాఖాధికారి మొండయ్య, పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, అనుకర్ రావు, వి.యు.యం.ప్రసాద్, టి. ఎస్వీ. రమణ, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ ప్రశాంత్, కవిత, సమన్వయకర్తలు, గైడ్ కెప్టెన్ రజిత లు అభినందించారు.

## జూన్ 7,8 తేదీలలో జిల్లా బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ పోటీల నిర్వహణ

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్ డిస్ట్రిక్ట్ షటిల్ బ్యాట్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తేదీ 7,8 జూన్ శనివారం, ఆదివారం రోజు న కరీంనగర్ క్లబ్, రెవెన్యూ క్లబ్ లో కరీంనగర్ జిల్లా బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్ సీనియర్ ఉపాధ్యక్షులు వై.ఉపేందర్ రావు ఒక ప్రకటనలో తెలియజేశారు .ఇందులో గర్ల్స్ అండ్ బాయ్స్ కి సింగిల్స్, డబుల్స్ విభాగాలలో అండర్ 11, 13, 15, 17, 19, ఓపెన్ మెన్స్ అండ్ ఉమెన్స్ , 35o, 40o, 45o, 50o, 55o,60o, 65o, 70o, 75o సెలక్షన్స్ నిర్వహించబడును.కావున కరీంనగర్ జిల్లా బాడ్మింటన్ క్రీడాకారులు ఒరిజినల్ ఆధార్ కార్డు తో పాటు ఒక జిరాక్స్ కాపీ తీసుకురాగలరు. ఇతర వివరాలకు టోర్నమెంట్ నిర్వాహకులు రవి 7981188648 సంప్రదించగలరని తెలిపారు.కరీంనగర్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి, తెలంగాణ బ్యాట్మింటన్ అసోసియేషన్ సీనియర్ ఉపాధ్యక్షులు వై ఉపేందర్ రావు, కరీంనగర్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సిరి రవి, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ జి ఆనంద్ కుమార్ %జూగా% ,జగిత్యాల జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, పి, రామ్ మోహన్ రావు , టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కమిటీ మెంబర్ మాజీ జెడ్పిటిసి లింగంపల్లి , శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## భూభారతి తో భూ సమస్యలు పరిష్కారం

- హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి

**సూర్య, చిగురుమామిడి.**

చిగురు మామిడి మండలం, కొండాపూర్ గ్రామంలో తాసిల్దార్ రమేష్ ఆధ్వర్యంలో భూభారతి, గ్రామసభ నిర్వహించారు. వివిధ భూ సమస్యల పైన రైతులు రెవిన్యూ అధికారులకు, తమ ,తమ , బూ సమస్యల పరిష్కారం కొరకు అప్లికేషన్ ఫారాలను అధికారులకు అందజేసినారు. తాసిల్దార్ రమేష్ మాట్లాడుతూ కొండాపూర్ గ్రామంలో భూభారతి గ్రామసభ నిర్వహించామని, గ్రామసభలో అధిక సంఖ్యలో రైతులు పాల్గొని 33 అప్లికేషన్ ఫారాలు వచ్చినాయని ఆయన తెలియజేశారు, వాటిని పరిశీలించి పై అధికారులకు తెలియజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,తాసిల్దార్ ముద్దసాని రమేష్, డిప్యూటీ తాసిల్దార్ స్వరూపరాణి, గిర్దవరులు తార దేవి,అరుణ్, జూనియర్ అసిస్టెంట్ ప్రశాంత్ రెడ్డి, అనిల్, విజయ్, సంతోష్ ,రికార్డ్ అసిస్టెంట్ శ్వేత, అనిత, ప్రవీణ్, కార్యదర్శి అమృత వర్షిని, గ్రామపంచాయితి సిబ్బంది ,రైతులు ,తదితరులు, పాల్గొన్నారు.

## ట్రైనీ ఎస్ఐ పై చర్యలకు జాప్యం ఎందుకు

**సూర్య, హుజురాబాద్**

సైదాపూర్ ట్రైని ఎస్ఐ భార్గవ్ పై చర్యలు తీసుకోవడంలో పోలీసు ఉన్నత అధికారులు ఎందుకు జాప్యం చేస్తున్నారని టిపిసిసి ఎస్సి డిపార్ట్ మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు సంపత్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ట్రైనీ ఎస్ఐ పై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర జాతీయ ఎస్సీ కమిషన్ కు, మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు తీసుకోవడంలో పోలీసు, అధికారులు జాప్యం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా వెంటనే దళితులపై దౌర్జన్యం చేసిన ట్రైనీ ఎస్ఐ పై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## వల్భాపూర్ లో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ శిక్షణా కార్యక్రమం

**సూర్య, వీణవంక**



కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో సంపన్న రైతు దేశానికి గర్వ కారణం అనే ఉద్దేశ్యంతో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ అనే కార్యక్రమం ను మే 29 నుండి జూన్ 12 వరకు అనగా 15 రోజులు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్య క్రమంలో వ్యవసాయ వ్యవసాయ, అనుబంధ రంగాలలో నూతన సాంకేతిక పరిజ్ఞానం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల గురించి రైతులకు నేరుగా శాస్త్ర వేత్తలు అవగాహన కల్పించడం జరుగుతుంది. దీనిలో భాగంగా మంగళ వారం ఉదయం కృషి విజ్ఞాన కేంద్రం, జమ్మికుంట, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వల్భాపూర్, రెడ్డిపల్లి, ఘన్ముకుల గ్రామాలలో ఈ కార్యక్రమా న్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు పంట ల సాగులో ఎదురవుతున్న సమస్యలను, నూతన సాంకేతిక పరిజ్ఞానం గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి నుండి డా. కృష్ణవేణి, కేవికే నుండి డా. వెంకటేశ్వర రావు, సీనియర్ శాస్త్రవేత్త, డా. మహేష్, శాస్త్రవేత్త ప్రభాకర్, ఫిషరీస్ శాస్త్రవేత్త, శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి గణేశ్, సంగీత పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

**సూర్య గంగాధర**




ప్రభుత్వం నుండి ఎటు వంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకున్నట్లు గంగాధర ఎస్సై వంశీకృష్ణ తెలిపారు.ఏలగందుల నుండి గర్షకుర్తి గ్రామానికి సరఫరా చేస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను గంగాధర మండలం పెద్ద అచ్చంపల్లి గ్రామంలో పట్టు కున్నట్లు తెలిపారు.విచారించగా వారు కొత్తపల్లి మండలం ఎలగందుల గ్రామానికి చెందిన ఏపీ 15 టీబీ 5810 నంబర్ గా గల ట్రాక్టర్ ఓనర్ బోనాల పరశురామ్, డ్రైవర్ బొంతపల్లి అనిల్ కుమార్టీ.స్ 02 యూబి 9082నంబర్ గా గల ట్రాక్టర్ ఓనర్ డ్రైవర్ రాచకొండ రమేష్ గా తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## దేశాన్ని" రక్షించాలంటూ" "పెండ్లి పత్రిక" పై ముద్రణ

-పలువురిని ఆకర్షిస్తున్న ఆహ్వాన పత్రికలు

**సూర్య, రామడుగు**




దేశాన్ని రక్షించబడినప్పుడే పుణ్యం వ్రతం యోగో లాంటి పుణ్య కార్యక్రమాలు లభిస్తా యని పెండ్లి పత్రికలో ముద్రించడంతో పలువురిని ఆకర్షించడం విశేషం.. వివరాల లోకి వెళితే రామడుగు మండల కేంద్రానికి చెందిన డబుల్ కార్ లక్ష్మీబాయి రాజు దంపతు ల కుమారుడు ప్రశాంత్ వివాహము తిరుమల తో ఈ నెల 4న నేడు సింగరేణి కమ్యూనిటీ హాల్ మందమర్రి లో వివాహం జరగనుంది.. కాగా ఈ వివాహ ఆహ్వాన పత్రిక పై డబుల్ కార్ రాజు వారి పెళ్లి సందడి పేరుతో ముద్రిం చిన భరతమాత ఫోటోతో దేశ రక్ష సమం పుణ్యం దేశ రక్ష సమం వ్రతం దేశ రక్ష సమం యోగో దృష్ట్యా నైవచ నైవచ అన్న స్లోగన్ తో దేశాన్ని రక్షించాలనే అర్థాలతో పెళ్లి పత్రిక పై ముద్రించారు... పెళ్లి ఆహ్వాన పత్రిక అందిన ప్రతి ఒక్కరూ పెళ్లి పత్రిక ముద్రించిన వారిని దేశాన్ని గౌరవించడం పట్ల ప్రత్యేకంగా అభినందిస్తున్నారు.

# రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి

**- భూభారతి చట్టంతో భూ సమస్యల శాశ్వత పరిష్కారం - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భూభారతి నూతన రెవెన్యూ చట్టం ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందని, భూ సమస్యలు ఉన్న ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. మంగళవారం కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడు ప్రాథమిక పాఠశాలలో, కొత్తపల్లి మండలం ఆసిఫ్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన భూభారతి గ్రామ రెవెన్యూ అవగాహనా సదస్సుల్లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ఇప్పటికే జిల్లాలోని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన మండలం సైదాపూర్ లో, అన్ని మండల



కేంద్రాలలో రెవెన్యూ అవగాహన సదస్సులు విజయవంతంగా నిర్వహించామని, ప్రజల నుండి భూ సమస్యల అర్జీలు స్వీకరించామని అన్నారు. ఆయా సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను రెవిన్యూ అధికారులు పరిష్కరిస్తున్నారని తెలిపారు. ఇదే విధంగా జూన్ 20వ తేదీ వరకు అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నామని,భూ సమస్యలున్న ప్రజలు ఈ రెవెన్యూ సదస్సులకు హాజరై దరఖాస్తు సమర్పించాలని సూచించారు. ఆసిఫ్ నగర్, దుర్శేడు గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో ప్రజలు భూ సమస్యలకు సంబంధించిన అర్జీలను సమర్పించారు. అర్జీదారుల సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు, అధికారులకు కొన్ని సూచనలు, సలహాలు ఇచ్చారు. రెవెన్యూ అధికారులు ప్రజల దరఖాస్తులను స్వీకరించి, వెంటనే రసీదులు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. సకాలంలో సమస్యలు పరిష్కరించే లా చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ సదస్సులో హెల్ప్‌డెస్క్, రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించి, రైతుల భూసమస్యల దరఖాస్తులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీకిరణ్, తహసీల్దార్లు ఎన్.రాజేష్, ఆర్.వెంకటలక్ష్మి, రెవిన్యూ సిబ్బంది, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# నిరుపేదల అభివృద్ధికే ప్రభుత్వ సంక్షేమ పథకాలు

**- మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ.**

**- ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే, కలెక్టర్‌లు**

**సూర్య, ఇల్లంతకుంట**

నిరుపేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం పథకాలు అని మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.మంగళవారం మండలం లోని జంగంరెడ్డి పల్లె శ్రీ మాతా అన్నపూర్ణేశ్వరి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశం లో ప్రభుత్వం ప్రతిష్టాత్మక ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా ఇందిరమ్మ లబ్దిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా లు కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీల విషయంలో ప్రతిపక్షాలు ప్రజల్లో అపోహలు సృష్టించే ప్రయత్నం చేశాయని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ పూర్తిస్థాయిలో అమలు చేస్తామని, అందులో భాగంగానే ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందజేస్తూ భూమి పూజలు నిర్వహిస్తున్నామని చెప్పారు. త్వరలో కొత్త రేషన్




కార్డుల పంపిణీ జరుగుతుందని, ఆ వెనువెంటనే పెన్షన్లు ఇస్తామని ఆయన వివరించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా లేనప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ పథకాల అమలను కొనసాగించి తీరుతామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ మిగతా పార్టీల మాదిరిగా తప్పు వాగ్దానాలు ఇవ్వదని, చేయగలిగిందే చెబుతుందన్నారు. ఇప్పటికే ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణం, 500 కు గ్యాస్ సిలిండర్లు, 200 యూనిట్ల లోపు వారికి ఉచిత విద్యుత్తు, సన్న బియ్యం పథకాల ద్వారా ప్రజలు లబ్ధి పొందుతూ తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాలపై కొందరు విమర్శలు చేస్తున్నారని, ఉచిత ప్రయాణాల అవసరం లేనివారే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం ఇళ్లు లేని నిరుపేదలైన లబ్దిదారులందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తుందని, వెంటనే నిర్మాణాలు ప్రారంభించి తొందరగా పూర్తి చేసుకోవాలని తెలిపారు. నిబంధనలకు అనుగుణంగా నాణ్యతతో నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు.లబ్దిదారులందరూ సకాలంలో నిర్మాణపు పనులుచేపట్టి ఇళ్ల ను నిర్మించుకునేందుకు తోడ్పాటు అందించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శశికళ, తహసీల్దార్ ఫారూఖ్,ఏ ఎం సి వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్,మాజీ ఎంపిపి లు పూటూర్రి వెంకటరమణారెడ్డి, గుడిసె ఐలయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, ప్యాక్స్ మాజీ చైర్మన్ ఐ రెడ్డి మహేందర్ రెడ్డి, మానకొండూరు నియోజకవర్గం అధికార ప్రతినిధి పసుల వెంకన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సీనియర్ నాయకులు కార్యకర్తలు వివిధ గ్రామాల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఆకస్మిక తనిఖీలు

**- పశువుల అక్రమ రవాణా నివారణ, పోలీస్ స్టేషన్ల పనితీరుపై పరిశీలన**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం సోమవారం అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పశువుల అక్రమ రవాణా నివారణకు కమాన్పూర్ వద్దేపల్లి, మొక్కుంపూర్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టులను ఆయన తనిఖీ చేశారు.చెక్ పోస్టుల వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని పోలీస్ కమీషనర్ ఆరాతీశారు. వారు చేస్తున్న తనిఖీల తీరును పరిశీలించి, తనిఖీలకు సంబంధించిన వాహన వివరాల నమోదు మరియు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా చెక్



పోస్టు విధుల్లో ఉన్న సిబ్బందికి వాహన తనిఖీల గురించి బ్రీఫింగ్ ఇచ్చారు. రాత్రి సమయాల్లో అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత రక్షణ పాటిస్తూ విధులు నిర్వహించాలని సూచించారు. బారికేడింగ్‌ను సరైన క్రమ పద్ధతిలో అమర్చుకోవాలని తెలిపారు. అలాగే, రేడియం రిఫ్లెక్టింగ్ జాకెట్లు ధరించాలని, టార్చ్ లైట్, ఎల్.ఈ.డి. బ్యాటన్ వంటి పరికరాలను రాత్రి సమయాలలో తప్పనిసరిగా వాడాలని ఆదేశించారు. ప్రతి భారీ మరియు అతి భారీ వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని స్పష్టం చేశారు.

**పోలీస్ స్టేషన్ల తనిఖీలు:**

చెక్ పోస్టుల తనిఖీల అనంతరం, పట్టణంలోని కరీంనగర్ ఒకటవ, రెండవ, మూడవ పోలీస్ స్టేషన్లను సైతం కమీషనర్ గౌస్ ఆలం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అర్ధరాత్రి పోలీస్



స్టేషన్లలో హాజరులో ఉన్న సిబ్బందిని ఆరా తీశారు. డయల్ 100 ద్వారా అందిన ఫిర్యాదులు, వాటి నమోదు తీరు, మరియు సిబ్బంది స్పందించిన తీరుపట్ల ఆరా తీశారు. వివిధ నేరాల్లో పట్టుబడి, పోలీస్ స్టేషన్ల ఆవరణలో ఉన్న వాహనాలపై కూడా వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాత్రి సమయాల్లో పోలీస్ స్టేషన్లలో విధుల్లో ఉండే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

# దమ్మన్నపేటలో చిరుత పులి మళ్ళీ సంచారం...

**- చిరుత దాడిలో దూడ మృతి.**

**- పెద్దమ్మ అటవీ ప్రాంత గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**- అటవీ శాఖ డిప్యూటీ రేంజ్ అధికారిని అంజలి**

**సూర్య, గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామంలో మంగళవారం చిరుత పులి సంచారం కలకలం రేపింది. గ్రామానికి చెందిన ప్రకాష్ అనే రైతు తన వ్యవసాయ పొలం వద్ద దూడపై చిరుత పులి దాడి చేసి చంపే సింది. గ్రామస్తులు అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి అటవీశాఖ అధికారులు చేరుకొని పులి పాదముద్రలు, దూడను తిన్న విధానం,ఆధారంగా చిరుత పులి దాడి చేసిందని అటవీశాఖ అధికారులు నిర్ధారించారు. పెద్దమ్మ స్టేజి అటవీ ప్రాంత గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పొలాలకు వద్ద వెళ్లే రైతులు ఒంటరిగా వెళ్లకూడదని, అటవీ ప్రాంతంలో ఆవులు గేదలు మేకలు ఉంచకూడదని రాత్రి వేళల్లో రైతులు ఒంటరిగా వెళ్లకూడదని అటవీ శాఖ రేంజ్ అధికారిని అంజలి తెలిపారు.

# ఇలా అయితే వ్యాధులు రావా..?

**- మురుగునీటితో కాలనీవాసుల అవస్థలు**

**- పట్టించుకోని గ్రామపంచాయతీ అధికారులు**

**సూర్య, గంభీరావుపేట**



మురుగునీరు ముందుకు వెళ్లక కాలనీవాసులు అవస్థలు పడుతున్నారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని మూడవ వార్డులో పోలీస్ స్టేషన్ పక్కన ఇటీవలే డ్రైనేజీ నిర్మించారు. మురుగునీరు మాత్రం ముందుకు వెళ్లడం లేదు.దీంతో ఈగలు దోమలు వ్యాప్తి చెంది వ్యాధుల బారిన పడుతున్నామని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో ఉన్న మురుగునీటి సమస్యను అధికారుల దృష్టికి ఎన్నిసార్లు వివరించిన పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ఇప్పటికైనా మురుగునీటి సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# సహకార పరపతి సంఘాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

మెట్పల్లి మండల కేంద్రం లోని విశాల సహకార పర పతి సంఘంను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. రైతులకు ఎరువులను అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆదేశించారు. పంట విస్తీర్ణం బట్టి ఎరువులు రైతులకు అందజేయాలని, సహకార సంఘాల కార్యదర్శులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎరువుల విక్రయముపై పలు సూచనలు చేశారు. పంటల విస్తీర్ణం ఆధారంగా రైతులకు ఎరువులు విక్రయించాలని, రైతుల ఆధార్ కార్డ్, పాస్ పుస్తకము జిరాక్స్ కాపీలను తీసుకొని ఎరువులు విక్రయించాలని పి ఓ మిషన్ ఆధారంగానే రైతులకు విక్రయించాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ వెంట సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్టర్ ఎం శ్రీనివాస్, సీనియర్ ఇన్స్పెక్టర్ నిజాం, మెట్ పల్లి సహకార సంఘ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, మండల వ్యవసాయ అధికారి పాల్గొన్నారు.



# ఎంపీడీవో తీరుపై కలెక్టర్లుకు ఫిర్యాదు.

## - సిపిఐ మండల కార్యదర్శి నాగిని లక్ష్మారెడ్డి

**సూర్య చిగురు మామిడి.**

చిగురుమామిడి మండలంలో మంగళవారం సిపిఐ మండల సమితి కార్యాలయం అమరజీవి ముసుకు రాజిరెడ్డి స్మారక భవన్లో సిపిఐ నాయకులు విలేకరుల సమావేశంలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో, రాజీవ్ యువ వికాస పథకం ఎంపికలో అధికార పార్టీ నేతల జోక్యం తగదు. అర్హులైన లబ్ధిదారుల ఎంపికలో ఎంపీడీవో వైఖరి పై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తాం. సిపిఐ మండల కార్యదర్శి, జిల్లా కార్యవర్గ సభ్యులు నాగెల్లి లక్ష్మారెడ్డి,అందె స్వామి. చిగురుమామిడి మండలంలోని అర్హులైన పేదలను ఇందిరమ్మ ఇండ్లకు ఎంపిక చేయడంలో, రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారుల ఎంపికలో కూడా అధికార పార్టీ నేతల జోక్యం తగదని,అధికార పార్టీ నేతలకు అండగా నిలుస్తూ అర్హులైన వారిని ఎంపిక చేయడంలో ఎంపీడీవో వైఖరి సరిగా లేదని ఎంపీడీవో పై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని సిపిఐ చిగురుమామిడి మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు అందె స్వామి తెలిపారు. సమావేశంలోలక్ష్మారెడ్డి,స్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు గడుస్తున్నప్పటికీ అర్హులైన పేదలకు



సంక్షేమ పథకాలు అందడం లేదని, ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక కోసం గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలు కాంగ్రెస్ పార్టీ నాయకులతో గ్రామ ప్రత్యేక అధికారితో వేసినప్పటికీ గ్రామసభలు నిర్వహించకుండా అధికారులు కాంగ్రెస్ నాయకులు ఏకపక్షంగా వ్యవహరిస్తూ కాంగ్రెస్ పార్టీ వారికి అనుకూలమైన వారికే ఇండ్లు మంజూరు చేశారని, అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయలేదని, అనేకమందికి సొంత ఇండ్లు కూడా లేక కిరాయి ఇండ్లలో ఉంటున్నప్పటికీ వారికి మంజూరు చేయకపోవడం దారుణమని, ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో కూడా గ్రామాల్లో ఇండ్లు ఇప్పిస్తామని కొంతమంది దళారులు లబ్ధిదారుల నుండి డబ్బులు కూడా డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తుందని గ్రామాల్లో అధికారుల నియంత్రణ కొరబడిందని అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం వల్ల గ్రామాల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని,అనేకమంది దరఖాస్తులు చేసుకున్నప్పటికీ వాటి పరిశీలన కోసం గత వారం రోజులుగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి సెలక్షన్ల పేరుతో అర్ధరాత్రి దాకా మండల పరిషత్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులను తన చాంబర్ లో కూర్చోబెట్టుకొని సెలెక్షన్ చేయడం ఏమిటని ప్రశ్నించారు. లబ్ధిదారుల ఎంపిక కోసం ఒక జిల్లా స్థాయి అధికారి మండలంలో ఉన్న అధికారులు ఎంపిక చేయకుండా ఎంపీడీవో కాంగ్రెస్ నాయకులు ఎంపిక చేయడంపై అర్హులైన వారికి రాకుండా కాంగ్రెస్ అనుకూల వ్యక్తులకు మాత్రమే ఈ పథకం వర్తించే అవకాశం ఉంది అని, పార్టీలకతీతంగా జరగాల్సిన ఎంపికలో అధికార పార్టీ నేతల హస్తము ఉండడం సరైంది కాదని, లబ్ధిదారుల ఎంపికపై, ఎంపీడీవో వ్యవహార శైలి పై జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్ సీఈవో లకు ఫిర్యాదు చేస్తామని లక్ష్మారెడ్డి, స్వామి తెలిపారు.విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అందె చిన్న స్వామి, కాంతాల శ్రీనివాస్ రెడ్డి,మండల సహాయ కార్యదర్శులు బూడిద సదాశివ, పైడిపెల్లి వెంకటేష్, రైతు సంఘం మండల కార్యదర్శి గోలి బాపురెడ్డి లు తదితరులు పాల్గొన్నారు.



# రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి

## - కలెక్టర్ బి సత్యప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

తెలంగాణ ప్రభుత్వం తెలంగాణాను భూమి సమస్యలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దుటకై ప్రతిష్టాత్మకంగా చేసిన భూభారతి చట్టం-2025 భూభారతి నియమావళి 2025 అమలు పరచుటకై జూన్ 3 నుండి రాష్ట్ర వ్యాప్తముగా రెవెన్యూ సదస్సులను నిర్వహించుటకై ఆదేశాలు జారీ చేసినందున ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా లోని మెట్పల్లి మండల కేంద్రం, పెద్దాపూర్ గ్రామం, ఇబ్రహీంపట్నం మండలం లోని పకీర్ కొండాపూర్ గ్రామాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను పరిశీలించారు. అందులో భాగముగా మెట్పల్లి డివిజన్ లోని అన్నీ మండలాలలోని రెవెన్యూ గ్రామాలలో జూన్ 3 నుండి జూన్-20 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇట్టి సదస్సులలో అధికారుల బృందాలు రెవెన్యూ గ్రామాల వారీగా సందర్శించి రైతుల నుండి భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుంది అన్నారు . కావున రైతులందరు భూ సమస్యల అర్జీలతో పాటు సంబంధిత పత్రాలు జత చేసి అధికారులకు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్, మెట్పల్లి ఇబ్రహీంపట్నం, తహసీల్దారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# చందుర్తి లో సిపిఎల్3 మండల స్థాయి క్రికేట్ టోర్నమెంట్ ప్రారంభం.

## - చందుర్తి స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ అజీమ్.

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం రోజున మండల స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండల స్థాయి సి పి ఎల్ 3 క్రికెట్ టోర్నమెంట్ ను స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు మొహమ్మద్ అజీమ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడలపై ఆసక్తి కలిగి ఉండాలని అన్నారు. వేసవికాలంలో యువత టోర్నమెంట్లు నిర్వహించాలని అభ్యర్థన మేరకు చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక ఆర్.ఎం.పి గుగ్గిల సాగర్ ఆర్గనైజింగ్ గా ఈ టోర్నమెంటును నిర్వహిస్తున్నట్లుఆయన తెలిపారు. మండలంలో దాదాపు 500 మంది క్రీడాకారులు క్రీడల పట్ల ఆసక్తి కలిగి ఉన్నారని మండల కేంద్రంలో మినీ స్టేడియం కు వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాసు సహకరించాలని మినీ స్టేడియం ఏర్పరచుకున్నట్లయితే మైదానంలో క్రీడలతోపాటు జిమ్ కార్యక్రమాలు చేసుకోవచ్చని చందుర్తి మండల కేంద్రంలో 5 ఎకరాలతో క్రీడా మైదానం ఏర్పాటుకు ఎమ్మెల్యే కృషి చేయాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గొట్టే ప్రభాకర్, పులి సత్యం, స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు,

# నాణ్యమైన వరి వంగడాలతోనే అధిక దిగుబడులు...

## - అగ్రికల్చర్ రీసెర్చ్ స్టేషన్,కరీంనగర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రావణి

**సూర్య జూలపల్లి**



రైతులు నాణ్యమైన వరి విత్తనాలను ఎంపిక చేసుకొని అధిక దిగుబడులు సాధించాలని అగ్రికల్చర్ రీసెర్చ్ స్టేషన్, కరీంనగర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రావణి అన్నారు. మండలంలోని తేలుకుంట రైతువేదికలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం ద్వారా వ్యవ సాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ పరిశోధన స్థానం కూనారం నుండి 14 రకాల వరి వంగడాలను, ప్రతి రెవెన్యూ గ్రామంలో ఇద్దరు చొప్పున,ా ంవిన్యూ గ్రామం నుండి ఒక్కరికి చొప్పున 7గురికి పెసర విత్తనాలను అభ్యుదయ రైతులను గుర్తించి విత్తనాలను అందజేశారు.ప్రతి రైతు నాణ్యత ప్రమాణాలు పాటించి మంచి పంట దిగుబడిని సాధించి ఇతర రైతులకు విత్తనాన్ని పంపిణీ చేయడం వల్ల రైతులు అధిక దిగుబడులు సాధించి విత్తనాల ఖర్చును తగ్గించుకోవచ్చని అన్నారు. నాణ్యమైన విత్తనాన్ని రైతులు సాగు చేసి తదుపరి పంట ద్వారా ఉత్పత్తి అయిన విత్తనాన్ని తోటి రైతులకు తక్కువ ధరకే అందజేయాలని సూచించారు. ఎంపిక చేయబడిన రైతులకు విత్తనోత్పత్తిపై ఎప్పటికప్పుడు వ్యవసాయ శాస్త్రవేత్తల ద్వారా సలహాలు,సూచనలు అందిస్తామని అన్నారు. ఈ పథకం ద్వారా రానున్న రెండు మూడు సంవత్సరాలలో ప్రతి గ్రామాన స్వయం సమృద్ధి సాధించి తెలంగాణ రాష్ట్రం దేశంలో ఆదర్శంగా నిలవాలన్నదే ముఖ్య ఆశయమన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని ప్రత్యూష ఏఈవోలు, కిరణ్మయి,శ్రీవాణి, రాకేష్ రైతులు కళ్లెం దామోదర్ రెడ్డి, కూసుకుంట్ల వెంకట్ రెడ్డి,జెల్ల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఐటీఐలో అడ్మిషన్ల కోసం ధరఖాస్తు చేసుకోండి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జిల్లాలో 10వతరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని, విద్యార్థులు ఐటిఐలో అడ్మిషన్ కోసం ధరఖాస్తు చేసుకోవాలని జగిత్యాల ఐటిఐ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ గంట్యాల రవీందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అడ్మిషన్ ఆగస్టు 2025 సెషన్ కొరకు ఎన్సిటివి ప్యాటన్ జగిత్యాల ప్రభుత్వ ఐటిఐలో ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. కంప్యూటర్ ఆపరేటింగ్ ప్రొమింగ్ అసిస్టెంట్ 1సంవత్సరం, ఎలక్ట్రిషియన్ 2 సంవత్సరాలు, డ్రఫ్ట్ మన్ సివిల్ 2 సంవత్సరాలు కోర్సులో శిక్షణ పొందుటకు, ప్రైవేటు ఐటీఐలో గల ఎలక్ట్రిషియన్ 2 సంవత్సరాలు, డ్రఫ్ట్ మన్ సివిల్ 2సంవత్సరాలు, డీజిల్ మెకానిక్ 1 సంవత్సరం మొదటి దఫా ప్రవేశాలకు గడువు చివరి తేది జూన్ 21 కావున అర్హులైన అభ్యర్థులు ఆన్లైన్లో %ష్ట్రజూం://ఱ్ఱ్.వశ్రీఖఅ-స్త్ఖఅఖ.ఝశీఙ.ఱఅ% ద్వార దరాఖస్తు చేసుకోగలరని సూచించారు. 100 రూపాయల దరఖాస్తు రుసుము ఆన్లైన్ పేమెంట్ చెల్లించాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మెయిల్ ఐడి, మొబైల్ నంబర్ తప్పని సరిగా దరఖాస్తు చేసుకున్న విద్యార్థి అయ్యిఉండాలి. కోర్సు పూర్తిఅయ్యేవరకు మొబైల్ నంబర్, మెయిల్ ఐడీ మార్చకూడదన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం

**సూర్య ధర్మపురి**



ఏఐసీసీ మీనాక్షి నటరాజ్ , తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా పరిధిలోని ధర్మపురి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ధర్మపురి మండలంలో జరిగిన సమీక్ష సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ ప్రక్రియలో భాగంగా మండలంలో మీటింగ్ అనంతరం గ్రామ అధ్యక్షులు మండల అధ్యక్షులు బ్లాక్ అధ్యక్షుల దరఖాస్తుల స్వీకరణ తీసుకోవడం జరిగింది. ధర్మపురి నియోజకవరాగం, ధర్మపురి మండలంలో బ్రాహ్మణ సంగం లో కాంగ్రెస్ పార్టీ సమావేశం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే విప్, డీసీసీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పీసీసీ పరిశీలకులు కత్తి వెంకటస్వామి,పిసిసి రాష్ట్ర కార్యదర్శి జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు వైద్యుల అంజన్ కుమార్, ధర్మపురి మండల కాంగ్రెస్ అధ్యక్షులు దినేష్, శాలందర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జిల్లా యూత్ కాంగ్రెస్ బీసీ సెల్. ఏస్సీ సెల్ ,అనుబంధ సంఘాల నాయకులు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సింగరేణి పాలిటెక్నిక్‌ను దేశంలోనే అత్యుత్తమంగా అభివృద్ధి చేస్తాం

## - సిఅండ్ఎండి నూనావత్ బలరాం నాయక్

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి పాలిటెక్నిక్‌ను దేశంలోనే అత్యుత్తమంగా అభివృద్ధి చేస్తామని సిఅండ్ఎండి నూనావత్ బలరాం నాయక్ అన్నారు. సింగరేణి సంస్థ పాలిటెక్నిక్ 2025-26 విద్యా సంవత్సరానికి ప్రవేశాలు ప్రారంభమైనట్లు వారు తెలియజేశారు. మైనింగ్ (30 సీట్లు ), ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్ (30 సీట్లు), మెకానికల్ (30 సీట్లు), కంప్యూటర్ సైన్స్ (30 సీట్లు) వంటి వివిధ డిప్లొమా కోర్సులకు దరఖాస్తులను ఆహ్వానిస్తోందని తెలిపారు. కావున ఆసక్తి గల వారు పాలి సెట్-2025 లో దరఖాస్తు చేసుకోవాలని సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్, డైరెక్టర్(పా) కొప్పుల వెంకటేశ్వర్లు తెలిపారు.

# సిరిసిల్లలో 2కె యోగ ర్యాలీ

**సూర్య సిరిసిల్ల టౌన్**

యోగ దినోత్సవ దశాబ్ది ఉత్సవంలో భాగంగా మంగళవారం 2కే యోగ నడక కార్యక్రమాన్ని స్థానిక సిరిసిల్ల గాంధీ చౌక్ నుండి బతుకమ్మ ఘాట్ వరకు నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని సిరిసిల్ల యునాని డిస్పెన్సరీ యోగ శిక్షకులు బొల్లాజీ శ్రీనివాస్,తిప్పర వేణి స్వప్న ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి డిపిఎం తిరుపతి,ఏఎన్ఎంలు, పట్టణ ప్రజలు,బతుకమ్మ ఘాట్ సోల్జర్ స్పోర్ట్స్ నిర్వాహకులు అశోక్,సాయి,క్రీడాకారులు పాల్గొన్నారు.



# న్యాయ బిక్ష “పెట్టాలంటూ హైకోర్టు “గవర్నర్కు” విన్నపం..

## - అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోని వైనం..

**సూర్య రామడుగు**

కరీంనగర్ పట్టణంలోని వావిలాలపల్లిలో గత సెప్టెంబర్ 2022న భూమిని ఆక్రమించటంలో భాగంగా నిబంధనలకు వ్యతిరేకంగా చట్ట విరుద్ధంగా పేలుడు పదార్థాలను వినియోగించి భారీ పేలుళ్లకు పాల్పడ్డ ఒంటెల సుమ ఒంటెల సత్యనారాయణ రెడ్డి వారి అనుచరులపై అనేక మంది తో పాటు మూడపల్లి రమాదేవి అధికారులకు పోలీసులకుఫిర్యాదు చేశారు. విచారణలో బాధితుల ఇంటి ఎదురుగా ఉన్న ఎస్వీ రెసిడెన్స్ లోని సిసి పటేజలను పోలీసులు సేకరించారు. విచారణలో భాగంగా రమాదేవి వారి కుటుంబ సభ్యులతో పాటు అనేకమంది సాక్షాలను విచారణ అధికారులైన పోలీసురెవెన్యూ మునిసిపల్ తదితర సంబంధిత శాఖల అధికారులు సాక్షాలను రికార్డులతో సహా సేకరించారు..కారకునైనా ఒంటెల సుమ ఒంటెల సత్యనారాయణ రెడ్డి వారి అనుచరులు వారికి సహకరించిన కొంతమంది అధికారులు రమాదేవి ఇంటిని ఖాళీ చేయాలని తీవ్ర ఒత్తిడి చేస్తున్నారు.అంతేకాకుండా దశాబ్దాల కాలంగాని స్థిర నివాసం ఏర్పరచుకొని నివసిస్తున్న రమాదేవి ఇంటిపై అనేకసార్లు బెదిరింపులు దౌర్జన్యాలు చేస్తూ అక్రమ నిర్మాణాలు చేస్తూ ఇంటి ప్రహరీ కూల్చుతూ ఇంటికి వచ్చి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెడతామని గతంలో చేసిన ఫిర్యాదులను వెనక్కి తీసుకోవాలని లేనియెడల తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని అనేకసార్లు తన అనుచర వర్గంతో వచ్చి బెదిరించారని వాపోయారు. వాటన్నింటిని ఎప్పటికప్పుడు పోలీస్ రెవెన్యూ మునిసిపల్ తదితర శాఖ అధికారులకు ఫిర్యాదులు చేసిన స్పందించిన రెవెన్యూ మున్సిపల్ అధికారులు ఆయా ప్రాంతాన్ని పరిశీలించి ఆధారాలను సేకరిం చినారు.పోలీసు వేధింపులతో పాటు రమాదేవి కుటుంబ సభ్యులపై అక్రమ కేసులు పెట్టే కుట్రలు చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయించి పోలీస్ స్టేషన్కు పిలిచి వేధించడం అనేకసార్లు పోలీసులు వారి అనుచరులతో వచ్చి నానా విధాలుగా వేధింపులు బెదిరింపులు దౌర్జన్యాలు జరుగుతూనే ఉన్నాయని బాధితురాలు రమాదేవి ఆవేదన వ్యక్తం చేశారు..పేలుళ్లకు కారకులైన వారిపై చర్యలు తీసుకోకపోగా రమాదేవి కుటుంబ సభ్యులపై తీవ్ర ఒత్తిడి చేస్తున్నారని వాటన్నింటిపై ఎప్పటికప్పుడు పోలీసులతో పాటు ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తూ ప్రజావాణిలో అనేక సార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ చర్యలు నేటి వరకు తీసుకుంటున్న దాఖలాలు



లేవని అన్నారు. ఇప్పటికైనాశ్వేత పత్రం విడుదల చేయాలని కోరగా ఆయా శాఖల అధికారులు ఆర్డిఓ కే మహేశ్వర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ స్వయంగా వచ్చి పరిశీలించి ఆధారాలు సేకరించారు.రాజకీయ ఒత్తిడి కారణంగా వారు ఎలాంటి నివేదికలు శ్వేత పత్రం ఇవ్వకుండావారిపై ఎలాంటి చర్యలు నేటి వరకు తీసుకోలేదు అన్నారు. స్థానిక పోలీస్ అధికారులు ఎసిపి పోలీస్ కమిషనర్ రెవెన్యూ అధికారులు మున్సిపల్ అధికారులతో పాటు ఆయా శాఖల కార్యదర్శులతో పాటు ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి గవర్నర్కు సైతం పలు మార్లు ఫిర్యాదు చేసిన ఫలితం లేదని వాపోయారు.గత ఆగస్టు 9న ఒంటెల సుమ ఒంటెల సత్యనారాయణ రెడ్డి మహిళలు పోలీసులు అనుచరులు మూకుమ్మడిగా రమాదేవి ఇంటిపై దాడి చేసి హతమార్చే ప్రయత్నం చేసిఅడ్డు వచ్చిన వారిని కొడుతూ నానా విధాలుగా బీభత్సాలు సృష్టించి ఇంట్లో వస్తువులను చిందర వందరగా చేసి ఇంట్లో విలువైన వస్తువులను పత్రాలను తీసుకెళ్లారనిఇంటి ఆవరణంలో ఉన్నటువంటి చెట్లను కొట్టేస్తు ఇంటి హద్దులను తొలగించిన ఘటనపై పోలీసులకు ఫిర్యాదులు చేసిన నేటికి పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.మరుసటి రోజు సీఐ జాన్ రెడ్డి ఏసిపి నరేందర్ వచ్చి విచారించి ఆధారాలను సాక్షాలను సేకరించారు. తదానంతరం రాజీ కుదుర్చుకో వాలని ఒత్తిడి చేసి వీడియో చిత్రీకరించగా వారు అడ్డుకొని వెళ్లిపోయారు. పై విషయాలను న్యాయవాదులు బాధితులు పత్రికా ముఖంగా వివరించిన ఎలాంటి ప్రయోజనం లేకపోగా తధానంతరం ప్రజావాణిలో జరిగిన సంఘటనలు వివరిస్తూ ఫిర్యాదు చేయగా ప్రజావాణిలో బహిరంగంగా పోలీసుల సహకారంతో 80 ఏళ్ల వృద్ధురాలు అయినా రమాదేవిని ఆమె వెంట ఉన్న ఆమె కుమారుడుని పోలీసులు ప్రజావాణిలో బలవంతంగా బయటికి గెంటేసిరాజీ కుదుర్చుకోవాలని సూచించారు.

తదానంతరం జిల్లా యంత్రాంగం తో పాటు రాష్ట్ర యంత్రంగాన్ని ముఖ్య కార్యదర్శి తో పాటు గవర్నర్కు ఫిర్యాదులు చేశారు. అనేక ఆర్టిఏ దరఖాస్తులను కోరడం జరిగింది.నేటికి ఎలాంటి నివేదిక ఇవ్వక రెవెన్యూ, మునిసిపల్, పోలీసు, అటవీశాఖ అధికారులు ఎలాంటి చర్య తీసుకోలేదు. ఎలాంటి నివేదికలు ఇవ్వలేదు తదానంతరం కుటుంబ సభ్యులు రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని కలిసి విన్నపించగా వెంటనే స్పందించిన న్యాయమూర్తి రాష్ట్ర లీగల్ సర్వీసెస్ దాటి ద్వారా జిల్లా పోలీసు అధికారిని నివేదికలు కోరగా నీటికి ఇవ్వకపోగా భౌతిక దాడులు చేస్తామని ఇంటికి వచ్చి హెచ్చరికలు చేస్తూనే ఉన్నారు. వీటన్నింటిపై రమాదేవి కుటుంబానికి ఫిర్యాదుదారులకు,సాక్షులకు, ఆర్టిఐ దరఖాస్తుదారులకు ప్రాణహాని ఉన్నందున రక్షణ కల్పించాలని,కోరిన సమాచారం ఇస్తూ శ్వేతపుత్రం విడుదల చేయాలని జిల్లా రాష్ట్ర యంత్రాంగం తో పాటు ప్రభుత్వాన్ని హైకోర్టును గవర్నర్ ని అనేక ఫిర్యాదుల ద్వారా ఆర్థిల ద్వారా విన్నపాలు చేస్తున్నారు. ఆ కుటుంబానికి జరిగిన సంఘటన అన్నింటిపై నిజానిర్ధారణకు వచ్చిన అనేక కుల సంఘాలు,న్యాయవాద బృందాలు, స్వచ్ఛంద సంస్థలు, మానవ హక్కుల సంఘాలు,మహిళా సంఘాలు, ఎప్పటికప్పుడు నిజ నిర్ధారణకు వచ్చి పత్రికా ముఖంగా జరిగిన విషయాలను వివరిస్తూ అధికారులను ప్రభుత ్వాన్ని చర్యలు తీసుకోవాల్సిందిగా కోరడం జరిగింది, ఎలాంటి చర్యలు తీసుకుపోగా ప్రాణభయంతో రమాదేవి కుటుంబ సభ్యులు సాక్షులు ఆర్టిఐ దరఖాస్తుదారులు భయం గుప్పిట్లో బతుకుతున్నారు. పరిశీలనలో అనేక విషయాలు తెలిశాయి. వెంటనే వాటన్నింటిపై ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని పలువురు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# యాదవులు అన్ని రంగాల్లో రాణించాలి

## - యాదవులను బీసీ ఏ లోకి మార్చాలి.

## - జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొక్కు దేవేందర్ యాదవ్

**సూర్య గంభీరావుపేట**

యాదవులు అన్ని రంగాల్లో రాణించాలని, యాదవులను బిసి-డి నుండి బీసీ -ఏలోకి మార్చాలని జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొక్కు దేవేందర్ యాదవ్ పేర్కొన్నారు. గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో త్వరలో చేపట్టబోయే యాదవ శంఖారావం కోసం కొత్తపల్లి రాజుపేట కొలమద్ది గ్రామాలలో యాదవ సంఘం సభ్యులతో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు కొక్కు దేవేందర్ యాదవ్ హాజరై మాట్లాడారు. యాదవులు ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలని, సామాజికంగా ఆర్థికంగా ఎదగాలని అన్నారు. రాష్ట్రంలో యాదవులు 16 శాతం నుండి 21 శాతం వరకు ఉన్నామని, రాజకీయ పార్టీలు కేవలం ఓట్ల కోసమే యాదవులను వాడుకుంటున్నారని,రాష్టంలో



యాదవులకు సముచిత స్థానం కల్పించడం లేదన్నారు. రాష్ట్రంలో యాదవ ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని, యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేసి 500 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.రాష్టంలో యాదవ సామజిక వర్గం నుండి ఒక్క ఎమ్మెల్యే కూడా లేదని, కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్న ఏ ఒక్క యాదవ నాయకుడికికైనా ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రివర్గంలో చోటు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మండల జిల్లా అధ్యక్ష పదవులలోయాదవులకు స్థానం కల్పించాలని లేనియెడల గాంధీ భవన్ ముట్టడిస్తామని హెచ్చరించారు.అనంతరం యాదవ సంఘ సభ్యులు దేవేందర్ యాదవ్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు ఆయా గ్రామాల యాదవ కుల సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రెల్లి కార్మికులను సన్మానించిన అశోక్ వేముల

**సూర్య-గోదావరిఖని:**



ప్రజల ఆరోగ్య రక్షణ విషయంలో నిరంతరం వారి ఆరోగ్యాలను సైతం లెక్కచేయకుండా మనుషుల మలమూత్ర విసర్జన వ్యర్థాన్ని ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తున్న సీనియర్ రెల్లి కార్మికులను అమేజింగ్ స్టార్, రాజకీయ నాయకులు, సంఘ సేవకులు, సినీ నటులు అశోక్ వేముల సన్మానించి, నగదు పారితోషికంతో సత్కరించి వారికి స్వీట్లు తినిపించారు. ఈ మేరకు మంగళవారం తన పుట్టిన రోజును పురస్కరించుకొని అశోక్ వేముల ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సరిహద్దులో సైనికుడు ఎంత అవసరమో సమాజంలో రెల్లి కార్మికుడు కూడా అంతే అవసరమని, వారిని సమాజం చిన్న చూపు చూడకుండా ప్రభుత్వాలు వారికి ఒక ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆర్థికంగా వారిని, వారి కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పలువురు అతిథులు మాట్లాడుతూ ఎవరి ఊహకు అందని గొప్ప కార్యాన్ని అమేజింగ్ స్టార్ అశోక్ వేముల నిర్వహించడం సంతోషకరమని, పుట్టిన రోజున చుట్టూ ఉన్న నలుగురితో కలిసి కేకు కట్ చేసుకుని ఆటపాటలతో ఎంజాయ్ చేస్తూ ఉండే నేటి సమాజంలో.. ఎవరితో ఈ సమాజం ఆరోగ్యంగా ఉంటుందో గమనించి వారిని సన్మానించి, సత్కరించడం గొప్ప విషయం అని కొనియాడారు. ఇంకా ఈ కార్యక్రమంలో న్యూ ఇండియా పార్టీ జాతీయ నాయకులు డాక్టర్ జెవి రాజు, దయానంద్ గాంధీ, కొమ్మ కుమార్ యాదవ్, నీరటి శంకర్, మేకల శ్రీకాంత్ యాదవ్, ఫిరోజ్ ఖాన్, షరీఫ్, కన్నం రమేష్, ఫయాజ్, డైరెక్టర్ విజయ్, డైరెక్టర్ కొల్లూరు ప్రసాద్, సీనియర్ కళాకారులు దామేర శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బావుసాయిపేట లో ఒకే దేశం ఒకే ఎన్నిక కార్యక్రమం

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలంలోని బావుసాయిపేట్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మిర్యాల్కర్ బాలాజీ ఆధ్వర్యంలో ఒకే దేశం ఒకే ఎన్నిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కో కన్వీనర్ సురభి సురేష్ రావు, ఎడ్ల సుధాకర్ శక్తి కేంద్రం ఇంచార్జ్ బర్క రమేష్ బూత్ అధ్యక్షులు గుంటి పరశు రాములు, గోవిందరావుపేట బూత్ అధ్యక్షులు ఆంగోత్ సంతోష్ లావుడ్య తిరుపతి,ఎక్కలదేవి కొమురయ్య , బైరగోని శ్రీనివాస్, బైరగోని వెంకటేశం, ఎక్కలదేవి వేణు, తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే కాలంలో బిఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయం

## - బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు

**సూర్య ,వేములవాడ**



రాబోయే కాలంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డులనుండి నాయకులందరూ బిఆర్ఎస్ సైనికులుగా మారి రాబోయే ఎన్నికల్లో వారి సత్తా చూపించాల న్నారు. గడిచిన బిఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో చేసిన పనులను ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలన్నారు. ప్రతి వార్డు నుండి నాయకులందరినీ వారి వార్డు సమస్యలపై మాట్లాడించారు. అనంతరం వారు సలహాలను కూడా తీసుకొని ఏ విధంగా ముందుకు పోవాలో వివరించారు. మన మొదటి కర్తవ్యం పార్టీ బలోపేతానికి కృషి చేయా లన్నారు. సీనియర్ నాయకుల సలహాలు పార్టీకి అవసరమన్నారు. త్వరలోనే బూత్ స్థాయి, పట్టణ కమిటీలను వేసుకుందామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ బలాన్ని చూపించి మున్సిపల్ పై బిఆర్ఎస్ జండా వేయాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వార్డుల వారి గా జరిగిన అభివృద్ధిని వార్డు ప్రజలకు అర్థమయ్యేలా ప్రతి వార్డు నాయకుడు వివరించాలన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, ప్రధాన కార్యదర్శి క్రాంతికుమార్, సీనియర్ నాయకులు పోలాస నరేందర్, నరాల దేవేందర్, మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, జోగిని శంకర్, సిరిగిరి చందు, నరాల శేఖర్, గోలి మహేష్, నాయకులు నీలం శేఖర్, కొండ కనుకయ్య, కొండ నర్సయ్య, వెంగళ శ్రీకాంత్ గౌడ్, అంజద్ పాషా, చేపూరి రవీందర్, భాస్కర్ రావు, వెంకట్ రెడ్డి, వాసాల శ్రీనివాస్, గుడిసె సదానందం, ముద్రకోల వెంకటేశం, మల్లేశం, సుంకపాక రాజు, జడల చిన్న శ్రీనివాస్, సత్యనారాయణ, ప్రేమ్ చారి, పైడి శ్రీనివాస్, రాంబాబు, పోతూ అనిల్ కుమార్, సందీప్, లిక్కిడి మహేందర్, హింగే కుమార్, మధు, దేవరాజు, హరీష్, రాకేష్, దిలీప్, సాయి, పర్వేజ్, అసద్, ఉమర్, రఫీ, వార్డు అధ్యక్షులు, నాయకులు తదితరులు ఉన్నారు.

# సింగరేణి భవిష్యత్ కు బంగారు బాటలు వేద్దాం

- అన్ని ఏరియాల్లోనూ నూతన గనుల సాధనకు ముమ్మర ప్రయత్నాలు-కంపెనీ అభివృద్ధికి ప్రతి ఏరియా జీఎం ప్రణాళికలు సిద్ధం చేయాలి
- ఉత్పత్తి, నాణ్యత, బొగ్గు రవాణా పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి -ఉద్యోగుల, అధికారుల పని గంటలపై, క్రమశిక్షణ పై శ్రద్ధ వహించాలి
- ప్రాజెక్టులను త్వరితగతిన ప్రారంభించేందుకు అటవీ, ఇతర అనుమతులు సత్వరమే సాధించుకోవాలి
- కంపెనీ తొలిసారిగా కొత్తగూడెం ప్రధాన కార్యాలయం నుంచి ఒక్కో జీఎంతో ప్రత్యక్ష సమీక్ష
- ఆయా ఏరియాల ప్రస్తుత , భవిష్యత్ ప్రాజెక్టులపై జీఎంలకు సీఎండీ నేనావత్ బలరాం సుదీర్ఘ సమీక్ష

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలోని 12 ఏరియాల ప్రస్తుత గనుల పరిస్థితి, భవిష్యత్తు లో చేపట్టబోయే గనుల సాధన కు అవలంబించాల్సిన కార్యాచరణపై సంస్థ సీఎండీ నేనావత్ బలరాం నాయక్ ప్రత్యేక దృష్టి సారించారు. ఇందుకోసం క్షేత్రస్థాయిలోకి వెళ్లి సమీక్షలు నిర్వహిస్తూ అధికారులు, ఉద్యోగులకు కర్తవ్య బోధ చేస్తున్నారు. ఇందులో భాగంగా సంస్థ ప్రధాన కార్యాలయమైన కొత్తగూడెంలోనే ఉంటూ ఉద్యోగులందరినీ కలుస్తూ వారిలో స్ఫూర్తి నింపుతున్నారు. ఇటీవల కంపెనీలోని మేనేజర్ స్థాయి అధికారులతో, అలాగే కంపెనీలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ లైజన్ అధికారులతో, ఉద్యోగ సంఘాల నాయకులతో మాట్లాడిన సీఎండీ... మంగళవారం ఏరియా జీఎంలతో ఎప్పుడూ లేని విధంగా ఒక్కొక్కరితో ప్రత్యక్షంగా సమీక్ష నిర్వహించి భవిష్యత్ పై దిశా నిర్దేశం చేశారు. ఏరియా జీఎంలతో తొలిసారిగా సుదీర్ఘంగా 10 గంటల పాటు ప్రత్యక్ష సమీక్ష నిర్వహించారు. కంపెనీ విస్తరణపై అలాగే కంపెనీ ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారంలో ఏరియా జీఎంలు పోషించాల్సిన పాత్రను కూలంకశంగా వివరించారు. ఆయా ఏరియాల్లో ఉన్న సమస్యలు, వాటికి సంబంధించిన పరిష్కారాలను సూచిస్తూ సమీక్షను



కొనసాగించారు. ఈ సందర్భంగా ఉత్పత్తి సాధనలో కీలకమైన ఓవర్ బర్డెన్ తొలగింపులోనూ ఎదురయ్యే సమస్యలను తొలగించేందుకు సంబంధిత కాంట్రాక్టర్లతోనూ అప్పటికప్పుడే మాట్లాడి వారి ఇబ్బందులను తొలగించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా ఏరియాల్లో బొగ్గు ఉత్పత్తి తో పాటు రవాణాపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, బొగ్గు నాణ్యత, రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని స్పష్టం చేశారు. పనుల్లో సమర్థత ప్రదర్శించని వారి పట్ల కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అలాగే నూతన గనులు లేకపోతే ఇల్లందు, మణుగూరు, బెల్లంపల్లి తదితర ఏరియాల భవిష్యత్తు ఉండదని, ఈ నేపథ్యంలో నూతన గనుల కోసం కూడా ప్రయత్నాలు సాగించాలన్నారు. ముఖ్యంగా అటవీ అనుమతుల సాధనలో ఎలాంటి జాప్యం జరగకూడదన్నారు.భూగర్భ గనుల్లోనూ నష్టాల నివారణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, కంపెనీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన శాంతి ఖని, అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ లో నష్టాల నివారణకు ప్రత్యేక కమిటీని కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఉద్యోగులు యంత్రాలతో షిఫ్ట్ లో పూర్తి పని గంటలు పనిచేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉండే వారిని అవసరమైతే తొలగించాలని కూడా ఆయన ఆదేశించారు. గైర్హాజరు శాతాన్ని గణనీయంగా తగ్గించాలని, ఈ విషయంలో కఠినంగా వ్యవహరించాలని కూడా ఆయన సూచించారు. నైనీ లో బొగ్గు ఉత్పత్తి పైనా ఈ సందర్భంగా సమీక్షించారు. బొగ్గు రవాణాను సాఫీగా చేయాలన్నారు. నాణ్యత పెంపుదల చర్యల్లో భాగంగా సత్తుపల్లి వద్ద ఒక కోల్ వాషరీ ఏర్పాటుకు గల అవకాశాలను కూడా పరిశీలించాలని కోరారు. కొత్తగూడెంలో జరిగిన సమావేశంలో డైరెక్టర్ (ఈఅండ్ఎం) డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ మరియు పర్సనల్) కొప్పుల వెంకటేశ్వర్లు, కోల్ మూమెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.డి.ఎం.సుభాని, జనరల్ మేనేజర్ (సి.పి.పి.) ఐత మనోహర్, ఏరియాల జనరల్ మేనేజర్లు, కార్పొరేట్ జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ శిక్షణ శిబిరాల నిర్వహణలో కుంభకోణంపై ధర్నా

-రూ.కోటిమేర అవకతవకలు జరిగాయని ఆరోపణ.. -కంప్యూటర్ల కొనుగోలులో అక్రమాలపై విచారణ..
-డిఈఓను తొలగించాలని కలెక్టరేటు ఎదుట ఆందోళన..

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి జిల్లా విద్యాశాఖాధికారిపై విద్యార్థి యువజన సంఘాల సమితి నేతలు అవినీతి ఆరోపణలు చేశారు. డిఈఓ అవినీతిపై విచారణ జరిపించి విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కలెక్టరేటు ఎదుట సమితి నాయకులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థి యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు అమరగాని ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లా విద్యాధికారి మాధవి అవినీతి, అక్రమాలు చేస్తూ, అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. టీచర్ ట్రైనింగ్ క్యాంపుల నిర్వహణలో ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తూ రూ. 35లక్షల మేర భారీ అవకతవకలు జరిగాయని, సమగ్ర శిక్ష నిధుల వినియోగంలో జిల్లా ప్రాజెక్ట్ అధికారిగా మాధవి రూ. 65లక్షల మేర అవకతవకలకు పాల్పడ్డారని పేర్కొన్నారు. కంప్యూటర్లు, ఫర్నిచరు, స్టేషనరి కొనుగోళ్లలో అక్రమాలు జరిగినట్లు సంబంధిత అధికారులు



ఏడాదిక్రితమే డీఈఓకు వ్యతిరేకంగా నివేదిక ఇచ్చినా ఇప్పటి వరకు జిల్లా కలెక్టరు చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాల నుండి వసూలు చేసిన డబ్బుతో ఇన్స్ పైర్ అవార్డుల కార్యక్రమం నిర్వహించి, ప్రభుత్వ నిధులను మాత్రం జేబులో వేసుకున్నారని ఆరోపించారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ అనుమతి లేకుండా లక్ష్య ఇంటర్నేషనల్ ప్రైవేటు పాఠశాల ప్రారంభించినా చర్యలు తీసుకోకపోవడం వెనుక లావాదేవీలు జరిగాయని అనుమానించాల్సి వస్తోందని స్పష్టం చేశారు. ప్రైవేటు పాఠశాలల అక్రమాలపై చర్యలు తీసుకోవాల్సిన కీలక బాధ్యత ఉన్న ఆమె నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. ఒప్పంద ఉద్యోగిని నియమించుకొని అక్రమ వసూళ్ళకోసం పాల్పడుతోందని పేర్కొన్నారు. ఒప్పంద ఉద్యోగి లావాదేవీలను పరిశీలిస్తే డీఈఓ అవినీతి బయటపడుతుందని స్పష్టం చేశారు. కలెక్టరు స్పందించి అవినీతి డీఈఓపై వేటు వేయకపోతే భారీ ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ప్రదీప్ తెలిపారు. ఈ ఆందోళన కార్యక్రమంలో ప్రజా సంఘాలు, రైతు సంఘాలు, విద్యార్థి యువజన సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వివైఎస్-ఎస్ జిల్లా అధ్యక్షులు సిలివేరు మధు, గూడెపు జనార్ధన్ రెడ్డి, రాజాం మహంతక్రిష్ణ, రామగిరి మహేందర్, జంగ కిరణ్ రెడ్డి, పంజాల రవీందర్ గౌడ్, వెంకటేశ్వర్లు, కొమ్ము ఐలయ్య, పెద్దోల్ల ఐలయ్య, దాడి రవీందర్, ఆలుబోజు రాజేందర్, దొడ్డ రాజయ్య, తీగల అశోక్ గౌడ్, మేరుగు కనకయ్య, కంచి శ్రీనివాస్, ఎల్లేష్ గౌడ్, అనిల్, గంగిపెల్లి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం

- మంథని వ్యవసాయ సహాయ సంచాలకులు ఎన్.అంజని

**సూర్య మంథని**

నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమాన్ని మంథని మండలంలోని సూరయ్యపల్లి గ్రామంలో మంథని వ్యవసాయ సహాయ సంచాలకు ఎన్. అంజని ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్య క్రమంలో మండలంలోని 32 రెవెన్యూ గ్రామాలలో, గ్రామానికి ముగ్గురు రైతుల చొప్పున ఎంపిక చేసి అధిక దిగు బడి ఇచ్చే విత్తనాలను పంపిణీ చేశారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం ఏ ఆర్ ఎస్ సైంటిస్ట్ మధుకర్ రావు రైతులకు వరి విత్తనాలైన కేఎన్ఎం1638, 2368, 12510, 7715, 118 రకాలు మరియు పెసర రకం ఎం జి జి 295 విత్తనాలను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మంథని వ్యవసాయ సహాయ సంచాలకులు ఎన్. అంజని, ఏ ఈ ఓ లు, రైతులు పాల్గొన్నారు.



# ప్రజలు చట్టాల పట్ల అవగాహన కలిగివుండాలి

- సీనియర్ సివిల్ జడ్జీ వి.భవాని

**సూర్య మంథని**




ప్రజలు చట్టాల పట్ల అవగాహన కలిగి వుండాలని మంథని సీనియర్ సివిల్ జడ్జీ వి.భవాని పేర్కొన్నారు. మంగళవారం ముత్తారం మండలం ఒడేడ్ గ్రామంలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యాన ఏర్పాటుచేసిన న్యాయ విజ్ఞాన సదస్సు లో వారు మాట్లాడుతూ నిరుపేదలకు అండగా లోక్ అధాలత్ పనిచేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.బార్ అసోషియేషన్ ఉపాధ్యక్షులు కె.రఘోత్తం రెడ్డి మాట్లాడుతూ పౌరుల హక్కులు, ,భాధ్యతలతో పాటు వివిధ చట్టాల పట్ల అవగాహన కల్పించారు.న్యాయవాది శశిభూషణ్ కాచె మాట్లాడుతూ విత్తన చట్టం, నిషేధించబడ్డ ఎరువులు, పురుగుల మందుల చట్టాల పై అవగాహన కల్పించారు. ముత్తారం ఎస్.ఐ నరేష్ మాట్లాడుతూ మహిళల చట్టాల పట్ల అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ శ్రీ అల్లాడి యాదగిరి రావు,లోక్ అధాలత్ సభ్యులు కనుకుంట్ల స్వామి, ప్రజలు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమం

- విత్తనాలను పంపిణీ చేసిన ఏవో సందీప్, ప్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్య యాదవ్

**సూర్య, కోనరావుపేట**



జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం రూపొందించిన నాణ్యమైన వరి, పెసర పునాది విత్తనాలను నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమం కింద కోనరావుపేట మండలంలోని 20 రెవెన్యూ గ్రామాల్లో గ్రామానికి ముగ్గురు చొప్పున ఎంపిక చేసిన రైతులకు నిజామాబాద్ రైతు వేదికలో లో మంగళవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సందీప్ మాట్లాడుతూ, "ప్రతి రైతుకు నాణ్యమైన విత్తనాల పంపిణీ చేయడమే ప్రభుత్వ లక్ష్యం మని పేర్కొన్నారు. ఫౌండేషన్ సీడ్ విత్తనాలతో సాగు చేస్తే, ఆ విత్తనాన్ని రెండేళ్ల నుండి మూడేళ్ల వరకు వినియోగం చవచ్చు అని తెలిపారు.రైతులు తమ పంటల నుండి ఉత్పత్తి చేసిన నాణ్యమైన విత్తనాలను ఇతర రైతులకు అందచేసే విధంగా ముందుకు రావాలని ఆయన సూచించారు. నాణ్యమైన విత్తనాలు మెరుగైన దిగుబడికి దోహదపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్య యాదవ్, డైరెక్టర్ రమేష్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి


**సూర్య, ఎల్లారెడ్డిపేట :**

ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన తిమ్మాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కరికె నాంపల్లి(75) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. మంగళవారం తన వ్యవసాయ భూమి వద్దకు వెళ్ళి వ్యవసాయ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు కాలు జారి బావిలో పడి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య శంకరవ్వ, కూతురు శైలజ ఉన్నారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతుడిని బావి నుండి బయటకు తీసి శవ పంచనామా చేసి పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# జిల్లాలో ఇద్దరు ఎస్ఐలకు స్థాన చలనం

- వేములవాడ రూరల్ ఎస్సైగా అంజయ్య నియామకం
- చందుర్తి నూతన ఎస్సైగా రమేష్

**సూర్య, వేములవాడ**



Office of the
Superintendent of Police,
Rajanna Sircilla. Dt.02.06.2025

C.No.A1/RSLA/01/2025

MEMO

Sub: Police - Rajanna Sircilla District - Attachment of certain SIs of Rajanna Sircilla district - Instructions issued - Regarding.

&&&

The following SIs of Rajanna Sircilla are attached to the Police Stations as shown against each temporarily till further orders.

| Sl. No. | Name of the SI | Present Place of posting | Attached to |
|---|---|---|---|
| 1 | J.Ramesh | Veernapally PS attached to Vemulawada Town PS | Chandurthy PS |
| 2 | B.Anjaiah | VR attached to Chandurthy PS | Vemulawada Rural PS |

The Inspector of Police, Vemulawada Town, CIs of Police, Chandurthy Circle and Vemulawada Rural Circle are instructed take necessary action about relieving and report of the above SIs immediately and inform the dates of relief and reports to this office promptly.

Sd/-Gite Mahesh Babasaheb, IPS.,
Superintendent of Police,
Rajanna Sircilla.

To
The individuals.
Through: Concerned CIs/Inspectors.
Copy to the Concerned CIs/Inspectors.
Copy to Addl.SP(Admn), Rajanna Sircilla.
Copy w/cs to DIG Zone-III, Rajanna, Karimnagar.
//t.c.f//

Administrative Officer

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇద్దరు ఎస్ఐలకు స్థాన చలనం కలిగింది. వేములవాడ రూరల్ ఎస్సైగా అంజయ్య నియామకం అయ్యారు. చందుర్తి నూతన ఎస్సైగా రమేష్ నియామకం అయ్యారు. ఇటీవలే వేములవాడ రూరల్ ఎస్సై మారుతి పదవి విరమణ పొందగా, ఆయన స్థానంలో చందుర్తి ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న బి.అంజయ్యని వేములవాడకు బదిలీ చేస్తూ, వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న జె.రమేష్ ను చందుర్తి ఎస్ఐగా బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే ఉత్తర్వులు జారీ చేశారు.

# గంజాయి విక్రేత అరెస్ట్

## - 1.2 కిలోల గంజాయి స్వాధీనం



**సూర్య, కరీంనగర్**

కొత్తపల్లి మండలం బావుపేట గ్రామంలో పోలీసులు నిర్వహించిన ఆకస్మిక తనిఖీలలో గంజాయి విక్రేతను అరెస్టు చేసి, అతని వద్ద నుండి 1.2 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని కొత్తపల్లి ఎస్ఐ సాంబమూర్తి తెలిపారు.వివరాల్లోకి వెళితే, బావుపేట గ్రామం లోని రాంరెడ్డి చికెన్ సెంటర్ ఎదుట ఒక వ్యక్తి నల్లని పాలిథిన్ కవర్‌తో పారిపోవడానికి ప్రయత్నిస్తుండగా, పోలీసులు వెంటనే అదుప ులోకి తీసుకున్నారు. అతని చేతిలోని కవర్‌ను తనిఖీ చేయగా, అందులో గంజాయి వాసన కలిగిన పువ్వులు, మొగ్గలు లభించాయి. విచారణలో నిందితుడు తన పేరు రాంపర్వేష్ సాయిని (46), బీహార్ రాష్ట్రానికి చెందిన వాడినని తెలిపాడు. గత కొంతకాలంగా కూలీ పని నిమిత్తం బీహార్ నుండి బావుపేట గ్రామానికి వచ్చి గ్రానైట్ కంపెనీలో పనిచేస్తున్నట్లు పేర్కొన్నాడు.ఇక్కడ గంజాయి అలవాటు ఉన్నవారికి గంజాయిని విక్రయించి సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యంతో బీహార్ వెళ్లి అక్కడ గుర్తు తెలియని వ్యక్తి వద్ద తక్కువ ధరకు గంజాయి కొని, ఇక్కడికి తీసుకువచ్చి చిన్న చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి ఒక్కో ప్యాకెట్‌ను రూ. 500 చొప్పున అమ్ముతున్నట్లు ఒప్పుకున్నాడు. ఈరోజు కూడా ఎవరికైనా అమ్మాలని అక్కడే నిలబడి ఉన్నట్లు తెలిపాడు. వెంటనే ఎస్ఐ సాంబమూర్తి ఇద్దరు ప్రభుత్వ పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి, నిందితుడి వద్ద ఉన్న గంజాయిని తూకం వేయగా సుమారు 1 కిలో 200 గ్రాముల గంజాయి ఉన్నట్లు తేలింది. స్వాధీనం చేసుకున్న గంజాయిని, నింది తుడి వద్ద ఉన్న సెల్ ఫోన్‌ను స్వాధీన పరుచు కొని, నిందితుడు రాంపర్వేష్ సాయినిని అదుపు లోకి తీసుకుని పోలీసు స్టేషన్‌కు తరలించారు. అనంతరం కేసు నమోదు చేసి, తదుపరి చర్యల నిమిత్తం కోర్టుకు రిమాండ్ తరలించనున్నట్లు పోలీసులు తెలిపారు.ఈ గంజాయి పట్టుబడ టంలో కీలకంగా వ్యవహరి ంచిన సీఐ నిరంజన్ రెడ్డి, ఎస్ఐ సాంబమూర్తి, సిబ్బందిని సీపీ గౌస్ ఆలం, ఏసీపీ శుభం ప్రకాష్ అభినందించారు.

# గ్రామ గ్రామాన రైతన్నకు నేస్తం కార్యక్రమం

**సూర్య, వేములవాడ**

వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం యొక్క బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో జూన్ 3న రైతులతో రైతువేదిక కార్యాలయం వద్ద నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు వరి పెసర విత్తనాలు పంపిణీ చేశారు. ఇట్టి విత్తనాలు యూనివర్సిటీ ద్వారా ధ్రువీకరించబడినవి, నాణ్యమైన కల్తీ లేని విత్తనాలు, వీటితో రైతులు



స్వయంగా విత్తనోత్పత్తి చేసుకోవచ్చన్నారు. అనంతరం రైతులు వ్యవసాయ శాస్త్రవేత్తలతో మరియు అధికారులతో పంటకు సంబంధించిన విషయాలపై చర్చించి సందేహాలను నివృత్తి చేసుకున్నారు. రైతులు ఈ కార్యక్రమంలో తెలుసుకున్న అంశాలను పాటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల, సిరిసిల్ల, వ్యవసాయ శాస్త్రవేత్తలు, పి.మాధవి, ఏఎంసీ ఛైర్మెన్ రొంది రాజు,వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ ఏఎంసీ డైరెక్టర్ ఖమ్మం గణేష్ , విద్యాసాగర్, పరశురాం వ్యవసాయ డివిజనల్ అధికారి రామారావు, జి.సాయికిరణ్ మండల వ్యవసాయాధికారి, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎం డి.ఇనామిల్, డి. రాజు, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

### బక్రీద్ పండుగ సందర్భంగా సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ కు వినతి

**సూర్య, కరీంనగర్**



బక్రీద్ పండుగ సందర్భంగా సౌకర్యాలు కల్పించాలని జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ని కలవడం కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈనెల 07 నుండి మూడు రోజుల జరుపుకునే పండుగ పురస్కరించుకొని నగరం, జిల్లాలోని మూడు మున్సిపల్, 14 మండలాల పరిధి లోని మసీద్ ఈద్ ఖ్రాస్తాన్ లను శానిటేషన్ వాటర్ కరంటు సౌ కర్యం పరిసర ప్రాంతం శుభ్రంగా ఉండే విధంగా చూడాలని, పశువులని ఖుర్బానీ ఇచ్చి నాకా వాటి కళాబేరాలు తరలించడానికి ట్రాక్టర్ సౌకర్యం, పోలీస్ బందోబస్త్, పశువులను సంత నుండి తీసుకోని వచ్చేటప్పుడు చెక్ పోస్టుల వద్ద వెటర్నరీ డాక్టర్ నుండి సర్టిఫికెట్ అని కొందరు కావాలని అసౌకర్యానికి గురి చేస్తున్నారు. ఇంకా కొన్ని సౌకర్యాలు కల్పించడానికి జిల్లా ముస్లిమ్స్ ల పక్షాన జిల్లా కాంగ్రెస్ మైనారిటీ డిపార్ట్మెంట్ ద్వారా విన్నపం చేశారు. కలెక్టర్ ను కలసిన వారిలో కాంగ్రెస్ మైనారిటీ నాయకులు సమద్ నవాబ్ నేహాల్ అహ్మద్ అబ్దుల్ రహేమాన్ మొహమ్మద్ కలిమోద్దీన్ ఫిరోజ్ ఆరిఫ్ ఖాన్ గౌస్ భాయ్ హనీఫ్ జాఫర్ ఉన్నారు.

### పని స్థలాల్లో తప్పకుండా రక్షణ చర్యలు పాటించాలి

**- సేఫ్టీ జిఎం సుంకరి మధుసూదన్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ పని స్థలాల్లో తప్పకుండా రక్షణ చర్యలు పాటించాలని రామగుండం రీజియన్ సేఫ్టీ జిఎం సుంకరి మధుసూదన్ అన్నారు. నూతనంగా ఆర్జీ రీజియన్ సేఫ్టీ జిఎం గా బాధ్యతలు చేపట్టిన సుంకరి మధుసూదన్ జిడికే సిఏం గని ని సందర్శించి తనిఖీ చేశారు. గని అధికారులతో కలిసి వ్యూ పాయింట్ నుండి క్వారీలో తీసుకుంటున్న రక్షణ పరిశీలించారు. రక్షణ చర్యలపై తగు సూచనలు అందించారు. ఈ తనిఖీలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సాయి ప్రసాద్, అఫీషియటింగ్ మేనేజర్ పొనుగోటి శ్రీనివాస్, ప్రాజెక్ట్ ఇంజనీర్ రమేష్, సీనియర్ సర్వే ఆఫీసర్ దీటి చంద్రమౌళి, బ్లాస్టింగ్ ఇంచార్జ్ పెరుమాళ్ళ శ్రీనివాస్, అడిషనల్ మేనేజర్ రవి, గంధం రాములు పాల్గొన్నారు.

## సూర్య కథనానికి స్పందన

**సూర్య, కోనరావుపేట**



సూర్య ఎఫెక్ట్

సూర్య దినపత్రిక లో ప్రచురితమైన " కొలనూర్‌లో సెస్ అధికారుల నిర్లక్ష్యం" అనే కథనానికి సెస్ అధికారులు స్పందించారు. కొలనూర్ లో సుద్దాల నరేష్ వ్యవసాయ భూమిలో లూజ్ వైర్ తో రైతులకు ప్రమాదం ఆని ఆదివారం నాడు సూర్య దిన పత్రికలో కథనం ప్రచురితమైంది.ఈ క్రమంలో సెస్ అధికారులు స్పందించి నూతన స్తంభాన్ని ఏర్పాటు చేసి లూజ్ వైర్లను సరి చేశారు.

### సింగరేణి లో పలువురు మైనింగ్ అధికారులు బదిలీ

**సూర్య, సెంటినరీ కాలనీ**




సింగరేణి సంస్థ లో పనిచేసే పలువురు మైనింగ్ అధికారులను బదిలీ చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేశారు. డిజిఎంలు మందమర్రి లో పనిచేస్తున్న మాటూరి రవీందర్ ను భూపాలపల్లి ఏజెంట్-1 గ్రూప్ కి, ఆర్జీ-3 డివిజన్ లో పనిచేస్తున్న ప్రవీణ్ వి ఫాటింగ్ ను ఎస్ఎంఎస్ ప్లాంట్ కు, మందమర్రి కాసిపేట మైన్ లో లో పనిచేస్తున్న నాగుల భూశంకరయ్య ను సేఫ్టీ కి, కె.జనార్దన్ ను అడ్రియాల గనికి, శ్రీరాంపూర్ ఇందారం ఓసీపీ లో పనిచేస్తున్న జి.రవి కుమార్ ను భూపాలపల్లి కి, కాలరీ మేనేజర్ లు కొత్తగూడెం జేవీఆర్ ఓసీపీ-2 లో పనిచేస్తున్న జి.దుర్గా ప్రసాద్ రావు ను కొత్తగూడెం రీజియన్ క్వాలిటీ కి, అడిషనల్ మేనేజర్ లు కొత్తగూడెం జేవీఆర్ ఓసీపీ-2 లో పనిచేస్తున్న బి.రమేష్ ను మందమర్రి కాసిపేట మైన్ కు, కొత్తగూడెం జేవీఆర్ ఓసీపీ-2 లో పనిచేస్తున్న బోయిన రమాకాంత్ ను భూపాలపల్లి కెటికే ఓసీపీ-2 ప్రాజెక్ట్ కు, సునీల్ కుమార్ ను అడ్రియాల గనికి, మణుగూరు ఏంటిసీపీ లో పనిచేస్తున్న సేరు మధుసూదన్ ను శ్రీరాంపూర్ ఓసీపీ-2 కు, ఇతర అధికారులను బదిలీ చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేశారు.

### సులబ్ కార్మికులకు చట్టబద్ధ హక్కులు అమలు చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ లో పనిచేసే సులబ్ కార్మికులకు చట్టబద్ధ హక్కులు అమలు చేయాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న డిమాండ్ చేశారు. సులబ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని భూపాలపల్లి ఎస్ఓటు జిఎం కవీంద్ర కు వినతి పత్రం అందచేశారు. సింగరేణిలో సులభ కార్మికులకు చట్టబద్ధ హక్కులు అమలు చేయాలని డిమాండ్ తో ఈ నెల 5వ తేదీన జరుగు కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మిక సంఘం డివిజన్ నాయకులు వెంకట లక్ష్మి, స్వరూప, బి.రాజయ్య, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు దుస్తులు సిద్ధం.

**సూర్య, పాలకుర్తి.**



పాఠశాలలు వేసవి సెలవుల అనంతరం పున ప్రారంభం కు సిద్ధమవుతున్న దశలో విద్యార్థులకు దుస్తులు సిద్ధమయ్యాయి. మండలంలో ని మొత్తం 31 పాఠశాలలకు 1500 విద్యార్థులకు దుస్తులు అందించేందుకు అందుబాటులో ఉన్నాయి. ప్రభుత్వం ఉచితంగా యూనిఫామ్స్ ఇస్తున్న దాంట్లో భాగంగానే 1500 దుస్తులను సిద్ధం చేసింది. ఐకెపి ఎపిఓ సదానందం ఆధ్వర్యంలో మహిళా సంఘాల చెందిన వారు విద్యార్థుల దుస్తులను పాఠశాలల వారీగా విద్యార్థుల కొలతలకు అనుగుణంగా పుట్టి సిద్ధంగా ఉంచారు. ఆరో తారీకు నుండి బడిబాట ప్రారంభమవుతున్న నేపథ్యంలో సిద్ధంగా ఉన్న దుస్తులన్నిటిని ఆయా పాఠశాలలకు అందించేందుకు ఐకెపి అధికారులు ఆలోచనలో ఉన్నారు. పాఠశాలలు ప్రారంభమైన మొదటి రోజే విద్యార్థులకు దుస్తులు అందించాలనే కసరత్తు చేస్తున్నారు.

### మండలంలో పెద్దమ్మ తల్లి ఉత్సవ కార్యక్రమాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలోని పిల్లిపల్లె గ్రామంలో పెద్దమ్మ తల్లి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవ కార్యక్రమంలో భాగంగా కమాన్పూర్ మాజీ ఎంపిటిసి పిల్లి చంద్రశేఖర్ జోగు కార్యక్రమంతో పాటు వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల సభ్యులు పాల్గొన్నారు.

### బోయినిపేటలో అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేయాలి

**- మత్స్యశాఖ మంథని అధ్యక్షులు పోతరవేని క్రాంతి**

**సూర్య, మంథని**



మంథని మున్సిపల్ పరిధిలోని బోయిన్ పేట లో అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేయాలని మంథని మత్స్యశాఖ అధ్యక్షులు పోతరవేని క్రాంతి కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బోయిన్ పేట్ కు ప్రధాన రహదారిలా ఉన్న రెండు రోడ్లకు కలిపి ఉన్న రహదారిని గత సంవత్సర కాలంగా నత్త నడకన పనులు కొనసాగిస్తూ, ఇటీవల రెండు నెలల క్రితం కంకర వేసి వదిలేసి ఇప్పటి వరకు దానిని పట్టించుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బోయిన్ పేట్ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సంబంధిత అధికారులను కోరారు. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని ఆయన అధికారులను డిమాండ్ చేశారు.

## "నాణ్యమైనవిత్తనాల" కోసమే "రైతు నేస్తం"

### - మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుమల

**సూర్య, రామడుగు**

రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం స్కీంను రామడుగు మండలం కేంద్రంతో పాటు 19 రెవెన్యూ గ్రామాలకు గాను 38 వరి బస్తాలను (రకం %జీ+ూ 24423) 10 నెగ్గం% సంచిని 19 పెసర బస్తాలు (రకం %వీ++%-295) 3 కేజీల బ్యాగులను రైతులకు మండల వ్యవసాయ శాఖ అధికారిని త్రివేదిక ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేణి తిరుమల తిరుపతి సింగిల్ విండో చైర్మన్ ఒంటరి మురలీకృష్ణ రెడ్డి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు తిరుమల మురలీకృష్ణ రెడ్డిలు మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనం ఇచ్చి విత్తన ఉత్పత్తి చేయగా వచ్చిన విత్తనం ద్వారా మళ్లీ రైతులకు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల మానిటరింగ్ ఆఫీసర్ గా సంపత్ (అసిస్టెంట్ ప్రొఫెసర్) మండల వ్యవసాయ అధికారిని %జు%.త్రివేదిక ఏఈఓలు సంపత్ అనంత్ రాజ్ రమేష్ గోవర్ధన్ ప్రసన్న కుమార్ సుమాంజలిలు రైతులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమం, నగర అభివృద్ధే లక్ష్యంగా అధికారులు, సిబ్బంది పనిచేయాలి

## -గ్రామాల్లో రహదారి ప్రమాదాల నివారణకు డివైడర్లు నిర్మించండి-రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్

సూర్య-గోదావరిఖని:

పేద ప్రజల సంక్షేమం, నగర అభివృద్ధే లక్ష్యంగా అధికారులు, సిబ్బంది పని చేయాలని రామగుండం శాసన సభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం ఇక్కడి ఎన్టీపీసీ లోని మిలీనియం హాల్ లో రామగుండం నగర పాలక సంస్థతో పాటు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బందితో నగరంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై అదనపు కలెక్టర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ (ఎఫ్ఏసి) జె.అరుణశ్రీ తో కలిసి ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత నగరంలో వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతున్నదని వివరించారు. ప్రభుత్వ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళి వివరించాల్సిన భాధ్యత క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న మున్సిపల్ వార్డు అధికారులు తీసుకోవాలని చెప్పారు. అర్హులకే ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు దక్కేటట్లు క్షేత్ర స్థాయి పరిశీలన చేయాలని వార్డు అధికారులకు సూచించారు. అధికారుల పని తీరుతో ప్రభుత్వ గౌరవ ప్రతిష్టలు పెరుగుతాయని, పారిశుద్ధ్య కార్మికుల సేవలతో ప్రజల ఆరోగ్యం, నగర సౌందర్యం ముడిపడి ఉంటుందని, ఎలాంటి లోటు పాట్లు లేకుండా



పటిష్టంగా పారిశుద్ధ్య సేవలు అందించాలని చెప్పారు. నగర పాలక సంస్థలో అవసరమైన పారిశుద్ధ్య సిబ్బంది, వాహనాలు అందుబాటులో ఉన్నందున నిబద్దత తో పని చేసి నగరాన్ని పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దాలని కోరారు. చీకట్లో అవాంఛనీయ సంఘటనలు నియంత్రించడానికి వీధి దీపాలన్నీ వెలిగేలా చూడాలని, రాబోయే వర్షాకాలం దృష్ట్యా మరింత అప్రమత్తంగా ఉండాలని వీధి దీపాల నిర్వాహక సిబ్బందిని ఆదేశించారు. ప్రతి అభివృద్ధి పని నాణ్యతతో, సకాలంలో పూర్తయ్యేలా ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షించాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సూచించారు. ప్రజల సౌకర్యార్థం రోడ్డు విస్తరణ పనుల్లో రాజీ పడే ప్రసక్తే లేదని, రోడ్డు డివైడర్ మధ్యలో నాటిన కోనోకార్పస్ చెట్లను తొలగించి వాటి స్థానంలో బోగన్ విల్లా, పామ్ ట్రీ తదితర జాతులకు చెందిన మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే ప్రహరీ గోడల ప్రక్కన రోడ్డుకు అడ్డుగా ఉన్న కొమ్మలను తొలగించాలని ఎన్టీపీసీ అధికారులను ఆదేశించారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పెద్ద సంఖ్యలో మొక్కలు నాటి, వాటి సంరక్షణ చర్యలు చేపట్టాలని, శాలపల్లి రోడ్డు విస్తరణకు సహకరించాలని ఎన్టీపీసీ అధికారులను కోరారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించాలని రామగుండం తహసిల్దార్ ను ఆదేశించారు. గ్రామాల నుండి రాజీవ్ రహదారిలోకి ప్రవేశించే క్రమంలో తరచుగా ప్రమాదాలకు గురవుతున్న నేపథ్యంలో అవసరమైన చోట్ల గ్రామ రహదారి పై స్పీడ్ బ్రేకర్లు నిర్మించాలని ఆర్.అండ్.బి అధికారులు, హెచ్.కె.ఆర్ సంస్థ ప్రతినిధులకు సూచించారు. లారీలు మెయిన్ రోడ్ల ప్రక్కన నిలపకుండా ఆటో నగర్ లోనే పార్కింగ్ చేసుకునేలా చూడాలని ట్రాఫిక్ పోలీస్ అధికారులను, రాజీవ్ రహదారి వెంబడి రోడ్డు కు అడ్డుగా ఉన్న విద్యుత్ టవర్లు తొలగించేందుకు చర్యలు చేపట్టాలని ట్రాన్స్ కో అధికారులను ఆదేశించారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు చేయడంలో ఉత్తమ పని తీరు కనబర్చిన వార్డు అధికారులకు, వివిధ విభాగాల అధికారులకు, సిబ్బందికి పురస్కారాలు అందజేస్తామని ప్రకటించారు. ఇంకా ఈ సమావేశంలో గోదావరిఖని ఏసిపి మడత రమేష్, ట్రాఫిక్ ఏసిపి సిహెచ్.శ్రీనివాస్, నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, ఎస్ఈ శివానంద్, ఈఈ రామన్, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీహరి, రామగుండం తహశీల్దార్ దత్తు ప్రసాద్ తోపాటు వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులు, ఎన్టీపీసీ, సింగరేణి, ఆర్.ఎఫ్.సి.ఎల్ అధికారులు, హెచ్.కె.ఆర్ ప్రాజెక్ట్ మేనేజర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనం-రైతన్నకు నేస్తం

సూర్య రాజంపేట



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం కలిసి చేపట్టిన నాణ్యమైన విత్తనం- రైతన్నకు నేస్తం అనే కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్ పాల్గొని రాజంపేట్ రైతు వేదికలో రైతులకు పరివిత్తన చిరు సంచులు అందజేయడం జరిగింది. ప్రతి రెవెన్యూ గ్రామంలో ముగ్గురు రైతులకు వరి, మొక్కజొన్న విత్తన చిరు సంచులు అందజేయడం జరుగుతుంది వారు అట్టి విత్తనాలు సాగుచేసి వచ్చిన ధాన్యమును విత్తనం గా మార్చి తమ గ్రామంలో గల మిగిలిన రైతులకు తక్కువ ధరకు అందించవలసి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఏ డి ఏ అపర్ణ మండల వ్యవసాయ అధికారి శృతి, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# టిప్పర్ ఢీ కొని ఒకరు మృతి

సూర్యకామారెడ్డి



టిప్పర్ ఢీ కొని ఒకరు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది.మండలంలోని ముల్లంగి (బి)గ్రామానికి చెందిన బుర్రోల్ల లక్ష్మణ్ మాదాపూర్ గ్రామం నుండి స్వగ్రామమైన ముల్లంగి (బి)గ్రామానికి ఎక్సెల్ మోపెడ్ పై వెళ్తుండగా అదేక్రమంలో ఇసుకను లోడ్ చేసుకోవడానికి వెళ్తున్న టిప్పర్ డ్రైవర్ అజాగ్రత్తగా,అతివేగంగా నడపడంతో ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలపాలైన లక్ష్మణ్ అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది.మృతుని కుమారుడు బూరోల్ల రాజు పిర్యాదు మేరకు టిప్పర్ డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

# నాలుగు గ్రామాల్లో ఉపాధి గ్రామ సభలు

సూర్య, సెంటినరీ కాలనీ

రామగిరి మండలం బేగంపేట,నాగేపల్లి, నవాబ్ పేట, రాజాపూర్ గ్రామాలలో ఉపాధి గ్రామ సభలు నిర్వహించారు. ఈ గ్రామ సభలకు ఎంపిడిఓ బ్రి శైలజా రాణి హాజరై మాట్లాడారు. రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో దేవరకొండ ఉమేష్, ఈసి లక్ష్మణ్, టిఏ సుప్రియ, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామ ప్రజలు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.



# భూలక్ష్మమ్మకు అంగరంగ వైభవంగా బోనాలు

సూర్య,లింగంపేట్



లింగంపేట్ మండల కేంద్రంలోని భూలక్ష్మమ్మకు మున్నూరు కాపు కులస్తులు అంగరంగ వైభవంగా బోనాలు తీశారు.మునురు కులస్తుల ఆరాధ్య దైవమైన భూలక్ష్మమ్మకు ఇంటికో బోనం తీసి గ్రామంలో ప్రధాన వీధుల గుండా ర్యాలీని డీజే చప్పులతో యువకులు నృత్యాలు చేస్తూ అమ్మవారి ఆలయం వరకు వెళ్ళి నైవేద్యంతో కూడిన బోనాలను అమ్మవారికి సమర్పించారు. తమను తమ పిల్లల్ని గ్రామాన్ని చల్లంగా చూస్తూ వర్షాలు సమృద్ధిగా పడాలని అమ్మవారిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బర్ల చందు,యూత్ ప్రెసిడెంట్ సంజయ్,ఆకుల ఆనంద్, పురుషోత్తం,యూత్ సభ్యులు,మున్నూరు పెద్దలు, మహిళలు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య సిబ్బంది సంక్షేమానికి పెద్ద పీట

## -డ్రెయిన్ క్లీనర్ లకు ఆయుష్మాన్ హెల్త్ కార్డులు

## -అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ

సూర్య-గోదావరిఖని:



పారిశుద్ధ్య సిబ్బంది సంక్షేమానికి పెద్ద పీట వేయడం జరుగుతుందని, వారి సంక్షేమానికి పెద్ద పీట ఇవ్వడం ద్వారా వారి పనితీరు మెరుగవడమే కాకుండా, సమర్థవంతంగా విధులను నిర్వర్తిస్తారని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, రామగుండం నగర కమిషనర్ (ఎఫ్ఏసి) జె.అరుణశ్రీ అన్నారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మంగళవారం ఎన్టీపీసీ మిలీనియం హాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఇక్కడి నగర పాలక సంస్థ పారిశుద్ధ్య విభాగంలో డ్రెయిన్ క్లీనర్ లుగా గా పని చేస్తున్న 18 మందికి ఆయుష్మాన్ హెల్త్ కార్డులను ఆమె పంపిణీ చేశారు. సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వచ్చే రూ.10 లక్షలకు అదనంగా ఆయుష్మాన్ హెల్త్ కార్డ్ ద్వారా మరో రూ.5 లక్షల వరకు నగదు రహిత వైద్య సేవలు అందుకోవచ్చని చెప్పారు. త్వరలోనే మరికొంత మంది డ్రెయిన్ క్లీనర్లకు కూడా ఈ కార్డులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటు వైద్య సంస్థల సహకారంతో పారిశుద్ధ్య కార్మికుల కొరకు వైద్య శిబిరాలు కూడా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి, ఈఈ రామన్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం, కుమార స్వామి, కిరణ్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్, ఎం.ఐ.ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనం - రైతన్నకు నేస్తం" అనే వినూత్న కార్యక్రమం ప్రారంభం

సూర్య, సెంటినరీ కాలనీ



పంట సాగు లో నాణ్యమైన విత్తనం యొక్క పాత్రను గుర్తించి, జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఈ సంవత్సరం "నాణ్యమైన విత్తనం - రైతన్నకు నేస్తం" అనే వినూత్న కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమంలో భాగంగా రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని రైతు వేదికలో విత్తన పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కరీంనగర్ డాట్ సెంటర్ కోఆర్డినేటర్ మదన్మోహన్ రెడ్డి , రామగిరి మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ లు ముఖ్య అతిథులుగా హాజరై రైతులకు నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పంటలో నాణ్యమైన విత్తనాన్ని వాడినపుడు దిగుబడులు కనీసం 10-15 శాతం వరకు పెరిగే అవకాశాన్ని రైతులకు తెలియచేసారు. రైతులు ఒకసారి నాణ్యమైన విత్తనాన్ని వ్యవసాయ పరిశోధన స్థానం ద్వారా సేకరించి, కొన్ని సాగు సాంకేతికతలను పాటిస్తే అదే విత్తనాన్ని 2-3 సంవత్సరాల వరకు వాడుకోవచ్చన్నారు. ఈ విధంగా విత్తన సాంకేతికతను గ్రామ స్థాయికి తీసుకెళ్లడం ద్వారా, రానున్న 2-3 సంవత్సరాలలో ప్రతి గ్రామం విత్తన స్వయం సమృద్ధిని సాధించడమే కాక, తెలంగాణ రాష్ట్రాన్ని విత్తన భద్రతలో దేశానికి ఆదర్శంగా నిలిపే లక్ష్యంతో ఈ కార్యక్రమం ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు అరవింద్, నవీన్, మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు మంజూరైన ఇండ్ల పత్రాల అందజేత

సూర్య రెంజల్



కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్నటు వంటి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టుకునే, లబ్ధిదారులకు పట్టాలను పంపిణీ చేసినట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్ తెలిపారు. మంగళవారం మండల లంలోని వీరన్న గుట్ట, కిషన్ తండా, వీరన్న గుట్ట తండా గ్రామాలలో లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసినటువంటి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పట్టాలను అందజేశారు. నిరుపేదల సొంతింటి కళ నిర్మాణం ఇందిరమ్మ ఇండ్లతో సాధ్యమవుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతుందని నమ్మకంతో ప్రజలు ప్రభుత్వాన్ని గెలిపించారన్నారు.గత ఉమ్మడి రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వ ఆయాంలోనే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టుకునేందుకు నిధులు మంజూరు చేసిందని నిరుపేదలైనటువంటి లబ్ధిదారులు కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి వెంకటేష్ జాదవ్, ఎంపీఓ రఫీ హైమద్, పంచాయతీ కార్యదర్శులు రాజు, సాయి బాబా, వెంకటరమణ, ఏఎంసీ మాజీ ఉపాధ్యక్షుడు ధనుంజయ్, మాజీ సర్పంచ్ లు జమున, గణేష్ న్యాయక్, కాంగ్రెస్ నాయకులు వినోద్, విజయ్, బన్నీ, శోకత్, సాయిలు, లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.